RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 34 పేజీలు: 08 శనివారం 19 జూలై 2025

# మా ప్రాజెక్టులను అడ్డుకోవద్దు

ప్రజా గొంతుక డెస్క్ పదేళ్ల వరకూ ఈ పాలమూరు బిడ్డ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉంటాడని స్పష్టం చేశారు. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టుకు అడ్డుపడొద్దని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును కోరుతున్నానని తెలిపారు. మీరు బాధ్యతగా ఉండండి.. మమ్మల్ని బతకనివ్వండంటూ విజ్ఞప్తి చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రద్దు చేసి ఉదారంగా వ్యవహరించాలన్నారు. మీరు సహకరించకపోతే విజ్ఞప్తులు చేస్తాం.. వినకపోతే పోరాటం ఎలా చేయాలో పాలమూరు బిడ్డలకు తెలుసన్నారు. అక్కడ సూర్యుడు ఇక్కడ మొలిచినా పాలమూరును అభివృద్ధి చేసి తీరుతామని కుండబద్దలు కొట్టారు."ఇది ఎంతో భావోద్వేగంతో కూడుకున్న సందర్భం. పాలమూరు జిల్లా అంటే కేసీఆర్ కు చిన్నచూపు. పాలమూరులో ఊరు లేకపోయినా పార్లమెంట్ లో నోరు ఎత్తకపోయినా కేసీఆర్ ను పార్లమెంట్ కు పంపింది పాలమూరు జిల్లా. గుండెల్లో పెట్టి చూసుకున్న పాలమూరు గడ్డకు కేసీఆర్ ఇచ్చింది ఏంటి? నిరంజన్ రెడ్డి సమాధానం చెప్పాలి. 98 జీవో ప్రకారం పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ నిర్వాసితులను ఎందుకు ఆదుకోలేదు? వాల్మీకి సోదరులను ఎస్టీ బోయలుగా మారుస్తానని చెప్పి కేసీఆర్ మోసం చేశారు. పదేళ్లలో ఈ సమస్యలను పరిష్కరించి ఉంటే పాలమూరు వాసులు మళ్లీ సమస్యపై కొట్లాడే పరిస్థితి ఉండేదా?" అని సీఎం రేవంత్ మండిపడ్డారు.





## ఒక్క సీటు రానివ్వను

ప్రజా గొంతుక డెస్క్ మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, 'గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవలేదని నేను స్పష్టంగా చెప్పాను. ఆ మాటను నిజం చేశాం. ఇప్పుడు వచ్చే ఎన్నికల్లో కూడా అదే తత్వం కొనసాగుతుంది. బీఆర్ఎస్‌కు ఖమ్మం జిల్లాలో ఒక్కటంటే ఒక్క సీటు కూడా రావడం లేదు' అని ధీమాగా ప్రకటించారు.

## నీటమునిగిన ప్యాట్నీ,కాలనీలు..



ప్రజా గొంతుక డెస్క్ ప్యాట్నీ నాలా పరిధిలో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. నీట మునిగిన ప్రాంతాలను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

## పొంగులేటి కాదు..బాంబులేటి



ప్రజా గొంతుక డెస్క్ ఖమ్మంలో ముగ్గురు మొనగాళ్లులాగా తిరుగుతున్నారని, బాంబులు పేలుతాయని పొంగులేటి చెప్పారని, గత దీపావళి పోయింది మళ్ళీ దీపావళి వస్తుందని, ఇప్పటివరకు ఒక్క బాంబు పేలలేదని ఎద్దేవా చేశారు. ఆయన పొంగులేటి కాదు, బాంబులేటి అని పిలుస్తున్నారని చురకలంటించారు.

## భారత కూటమి నుండి ఆప్ దూరం

ప్రజా గొంతుక డెస్క్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందే ఆమ్ ఆద్మీ పార్టీ ఇండియా అలయన్స్‌తో ఉన్న అన్ని సంబంధాలను పూర్తిగా తెంచుకుందిఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకుడు సంజయ్ సింగ్ తమ పార్టీ ఇండియా అలయన్స్ సమావేశాలకు హాజరు కాదని స్పష్టం చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు సంజయ్ సింగ్ మాట్లాడుతూ.. తమ పార్టీ, అరవింద్ కేజ్రీవాల్ ఇప్పటికే ఇండియా అలయన్స్ నుండి బయటకు వస్తున్నట్లు స్పష్టం చేశారని అన్నారు. టీఎంసీ, డీఎంకే వంటి ప్రతిపక్ష పార్టీలతో ఆప్ సమన్వయం కొనసాగిస్తుందని, ఆ పార్టీలు ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతు ఇస్తున్నందున, ఆ పార్టీ వాటికి మద్దతు ఇస్తుందని రాజ్యసభ ఎంపీ అన్నారు.







## ఫిష్ వెంకట్ కన్నుమూత

ప్రజా గొంతుక డెస్క్ టాలీవుడ్లోతీవ్రవిషాదంనెలకొంది. ప్రముఖటాలీవుడ్నటుడు, కమెడియన్ఫిష్ వెంకట్(53)కన్నుమూశారు. కొద్దిరోజులక్రితమేఓ ప్రైవేట్ ఆస్పత్రిలోచేరినఆయనకోలుకోలేక తుదిశ్వాస విడిచారు .

## బెంగాల్‌లోమహిళలకు రక్షణ లేదు

ప్రజా గొంతుక డెస్క్ పశ్చిమబెంగాల్‌లో మహిళలపై జరుగుతున్న అకృత్యాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికార టీఎంసీపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



కానీ మహిళలపై జరుగుతున్న అకృత్యాలు ఆవేదన, ఆక్రోశం కలిగిస్తున్నాయని అన్నారు. అయితే వాళ్లు పాలిస్తున్న రాష్ట్రంలోని ఆడకూతుళ్లపై జరుగుతున్న ఘటనలు తీవ్ర వేదన కలిగిస్తున్నారు. ఆడకూతుళ్లకు రక్షణ ఉండటం లేదు.

## 2034 లో నేనే సీఎం:

ప్రజా గొంతుక డెస్క్ 2034 వరకు పదేళ్లపాటు పాలమూరు బిడ్డ (తాను) సీఎంగా ఉంటాడు. కేసీఆర్.. ఈ విషయాన్ని డైరీలోనో.. నీ గుండెలపైనో రాసుకో' అని సవాల్ విసిరారు. పాలమూరు నుంచే ప్రజా ప్రభుత్వాన్ని నడుపుతానని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. 'ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందల కోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం' అని రేవంత్‌రెడ్డి ప్రకటించారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 19 జూలై 2025

# ముఖ్య మంత్రి రాకతో అక్రమ అరెస్టులు



కొల్లాపూర్: జర్నలిస్టు యూనియన్ నేతలను అరెస్టు చేసిన పోలీసులు ప్రజా గొంతుక న్యూస్,చిన్నంబావి,జూలై 18:- కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇంట్లో వెల్లి మండలంలోని జటప్రోల్ గ్రామం లో జరిగే భారీ బహిరంగ సభ కు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నా సందర్భంగా బీజేపీ పార్టీ మాజీ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ప్రస్తుత మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య, మండల బీజేపీ పార్టీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది. అదేవిధంగా టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు యూనియన్ నేతలను శుక్రవారం తెల్లవారుజామున పోలీసుల అరెస్టు చేశారు. గత 24 రోజులుగా జర్నలిస్టులు ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఈరోజు కొల్లాపూర్ కు ముహ?్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా ఈ అరెస్టులు జరిగాయి. ఈ అరెస్టులను టిడబ్ల్యూజెఎఫ్ జర్నలిస్టు యూనియన్ నాయకులు ఖండించారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు.



# హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిధుల దుర్వినియోగంపై విచారణ చేయాలని మంచిర్యాల ఏసీపీ కి వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శుక్రవారం క్రికెట్ అభివృద్ధి కోసం వచ్చిన నిధులను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు దుర్వినియోగం చేశారని, వేసవి శిబిరం కోసం వచ్చిన నిధులను కూడా దుర్వినియోగం చేశారని మంచిర్యాల పోలీస్ డిప్యూటీ కమిషనర్ కు మంచిర్యాల జిల్లా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫిర్యాదు చేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ జిల్లాలో క్రికెట్ అభివృద్ధి కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, క్రీడాకారులకు క్రీడా సామాగ్రి కానీ, వారికి శిక్షణ కార్యక్రమాలు కానీ జరపడం లేదని నిధులను వారి స్వలాభం కోసం వాడుకుంటున్నారని అసోసియేషన్ సభ్యులు ఫిర్యాదు చేశారు. నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి దోషులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన వారిలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్, జిల్లా కోఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు, కోచ్ లు జాడి శేఖర్, అల్లం గౌతం సభ్యులు మడే రాజేష్, హరీష్ తదితరులు ఉన్నారు.



# సిగాచి ప్రమాద మృతులకు సరైన పరిహారం చెల్లించాలి

కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ సంగారెడ్డి జిల్లా పాశ మైలారంలో నీ సిగాచి ఫార్మా కంపెనీలో జూన్ 30 నా జరిగిన ప్రమాదములో మరణించిన కార్మికులకు సరైన పరిహారం ఇవ్వాలని చౌటుప్పలలో జరిగిన సమావేశనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం మాట్లాడుతూ డిమాండ్ చేశారు.సిగాచి ఘటనపై కరపత్రం విడుదల చేయడం జరిగింది.అదేవిధంగా మరణించిన వారికి ఒక్కరికి కోటి రూపాయలు ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం కల్పించాలని, క్షతగాత్రులకు ఒక్కొక్కరికి 50 లక్షలు చెల్లించి, ప్రభుత్వమే బాధ్యత తీసుకొని వారికి మెరుగైన వైద్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా తగ్గిన రక్షణ చట్టాలను అమలు చేయాలని, కార్మిక చట్టాలను ఉల్లంఘించిన యాజమాన్యాలను కఠినంగా శిక్షించాలని, కార్మికుల, ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని డిమాండ్ చేశారు."సిగాచి" పరిశ్రమలో రియాక్టర్ పేలినందున 41 మంది అమాయక , పేద కార్మికులు మరణించడం జరిగిందని, 34 మంది చికిత్స పొందుతున్నారని, పదుల సంఖ్యలో కార్మికులు ఆచూకీ లభ్యం కాలేదని, కుప్పకూలిన భవనం శిథిలాల క్రింద ఎంతోమంది మాంసం ముద్దలుగా మారారని, ఈ ప్రమాదానికి కారణం యాజమాన్యం, ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఎండి పాషా, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, ప్రజా సంఘాల జిల్లా నాయకులు గోశిక కరుణాకర్, వెంకటేష్, యాదయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

# నిజమైన ఉద్యమకారులను గుర్తించండి



వలిగొండ జులై 18 ప్రజా గొంతుక ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సీమాంధ్ర దోపిడి పాలనపై తెలంగాణ ఉద్యమకారులు తిరుగుబాటు చేసి అనేక పోరాటాల తోటి రాష్ట్రాన్ని సాధించి పెడితే నేడు అనేకమంది నకిలీ ఉద్యమకారులు ఉద్యమకారుల పేరుతో ముందుకు రావడం సిగ్గుచేటని ప్రభుత్వం వెంటనే నిజమైన ఉద్యమకారులను గుర్తించాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేశారు త్యాగాలు చేసినఉద్యమకాలను గుర్తించి నకిలీ ఉద్యమకారులను ఇంటికి సాగనంపాలని ఆయన డిమాండ్ చేశారు ఉద్యమంతో సంబంధం లేని వారు త్యాగాలు అంటే ఏమిటో తెలియని వారు నేడు ఉద్యమకారులుగా రంగ ప్రవేశం చేయడం నిజమైన ఉద్యమకారులను అవమాన పరచడమేనని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రం కోసం పోలీసుల లాఠీ దెబ్బతిని తుపాకీ తూటాలకు త్యాగాలు చేసి జైలు జీవితాలు గడిపి జై తెలంగాణ అంటూ బలిదానాలు చేసి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను వెంటనే గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



# పెద్దపులినాగారం గ్రామంలో..

## గ్రామ దేవతలకు పట్టు వస్త్రాలు సమర్పణ

పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, మరియు మాజీ సర్పంచ్ బండారి.లావణ్యలింగం ముదిరాజ్, గ్రామదేవతలకు పట్టువస్త్రాలు సమర్పణ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. పిఎసిఎస్ చైర్మన్ మహేశ్వరం మంచే పాండు యాదవ్, మరియు మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్ ఆధ్వర్యంలో.. గ్రామ దేవతలకు పట్టు వస్త్రాలు సమర్పణ ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావలి దశరథ, మాజీ ఉపసర్పంచ్ లతీఫ్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ పల్నాటి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ కుండే.కిష్టయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక సమితి అధ్యక్షులు పల్నాటి నరేష్, గుండమోని పర్వతాలు ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ చైర్మన్, మాజీ వార్డ్ మెంబర్ గాజులపల్లి నరసింహ, మాజీ ఎంపిటిసి లక్ష్మణ్ నాయక్, కుండే కుమార్, పల్నాటి అశోక్ మాజీ వార్డ్ మెంబర్, మాజీ వార్డు మెంబర్ బూరుల రాజు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, ఏశమని శ్రీశైలం, అమీర్పేట్ లక్ష్మణ్, బండారి శేఖర్ ముదిరాజ్, గణపురం నరసింహ, యాదగిరి నరసింహ, యాదగిరి లక్ష్మణ్, పార్టీలకు అతీతంగా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ఖిల్లా మైసమ్మ దేవాలయం ఆవరణంలో ఏర్పాట్లను పరిశీలించిన దేప భాస్కర్ రెడ్డిబి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని ఖిల్లా మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు %ట% టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి బి అనంతరం వచ్చే ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించడానికి మంత్రి సీతక్క విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు%ట% టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి మరియు చైతన్యపూరి పోలీస్ స్టేషన్ సీఐ మరియు ఎస్ఐ తదితరులు....ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. బోనాల పండుగను అత్యంత వైభవంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. బోనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్ల నిధులను కేటాయించిందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడేలా బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలపై ఆ దేవతల దీవెనలు మెండుగా ఉండాలని అన్నారు ..



# అంగన్వాడి స్కూలు సందర్శించిన ఎంపీడీవో జలంధర్ రెడ్డి

వలిగొండ జులై 18 ప్రజా గొంతుక ప్రతినిధి మండలంలోని అరూరు నర్సాయగూడెం వెంకటాపురం గ్రామాలలో శుక్రవారం వలిగొండ ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు అంగన్వాడి స్కూలు అలాగే ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి పరిశుభ్రత పాటించాలని నేరు నిలువ లేకుండా చూసుకోవాలని కోరారు అంగన్వాడి స్కూల్లో సందర్శించి తగు.సూచన చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రమేష్ మౌనిక ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చండి గ్రామంలో పబ్బ మహేష్ గుప్త ఆర్థిక సహాయం.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 18: మెదక్ జిల్లా.శివంపేట మండలం, చెండి గ్రామంలో బంగారు గని శివమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు, మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త అలాగే కుటుంబానికి వారి సొంత నుండి 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఎల్లం, నాయకులు సత్యనారాయణ యాదవ్, వెంకట్ రెడ్డి, శంకరయ్య సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో పురస్కారం అందుకుంటున్న ఉపాధ్యాయురాలు కవిత.




శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 18 : మెదక్ జిల్లా. శివంపేట మండలం, దంతన్ పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు కవిత ఈనెల 3 నుంచి 17 వరకు జరిగిన పుప్పెటరీ ఇన్ ఎడ్యుకేషన్ ఇన్ లైన్ విత్ ఎన్ఈపి 2020 శిక్షణకు హాజరు కావడం జరిగింది. ఇటీవల ఉత్తమ బోధనతో రాష్ట్రస్థాయికి కవిత ఎంపిక కావడం జరిగింది. ఢిల్లీలో శిక్షణ పూర్తయిన సందర్భంగా పురస్కార ధ్రువీకరణ పత్రం అధికారులు అందజేయడం జరిగింది.

# బిసి రక్షణ చట్టం ఆవశ్యకత పై

## రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న గట్టు మొగలయ్య ముదిరాజ్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ బిసి సమాజ్ ఆధ్వర్యంలో ఇటీవల బీసీలపై దాడుల నేపథ్యంలో బిసి రక్షణ చట్టం ఆవశ్యకత రౌండ్ టేబుల్ సమావేశం ను సోమాజిగూడ ప్రెస్ క్లబ్ హైదరాబాదులో శుక్రవారం రోజున నిర్వహించగా బిసి పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపాలిటీ %ట% మండల కన్వీనర్ గట్టు మొగలయ్య ముదిరాజ్ పాల్గొనడం జరిగింది.ఈ సమావేశంలో బీసీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ బీసీల రక్షణ చట్టం కొరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిస్తూ, వెనుకబడిన తరగతులపై వివక్ష మరియు అణిచివేత నిరోధక చట్టం అమలకు ప్రతి ఒక్క బీసీ కులాలు సమైక్యంగా పోరాడి పునరావాసం, న్యాయం, గౌరవం కల్పించేందుకు చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ నాయకులు సంగెం సూర్యారావు, బొడ్డుపల్లి చంద్రశేఖర్, మోడల శ్రీనివాస్ సాగర్, వట్టి జానయ్య యాదవ్, మేకపోతుల నరేందర్ గౌడ్, వివిధ బీసీ సంఘాల నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మళ్లీ కెసిఆర్ కావాలంటున్నారు
## తెలంగాణ ప్రజలు



మెదక్ మార్కెట్ కమిటీ మాజీవైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్ 18 07 2025 మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పార్టీ కార్యకర్తలు అందరం సిద్ధంగా ఉన్నామని ధీమా వ్యక్తపరిచారు స్థానిక సంస్థలన్నీ ఎన్నికలు ఎంపీటీసీ జడ్పిటిసిలు సర్పంచులు ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ప్రజలందరూ బి ఆర్ ఎ స్ పార్టీశ్రేణులు అందరూ ఎన్నికలను ఎదుర్కొనే అందుకు సిద్ధంగా ఉన్నారు మళ్లీ తెలంగాణలో కెసిఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత ఉన్నది కెసిఆర్ పదేళ్ల పాలనలో వర్షాలు సమృద్ధిగా కురువగా నేడు వరుణదేవుడు సహకరించడం లేదని పేర్కొన్నాడు రైతుల సంక్షేమాన్ని పక్కన పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వ రైతులను మోసం చేస్తుందని విమర్శించారు రైతు భరోసా పథకం కేవలం ఎన్నికల ముందు ఒకసారి ఇచ్చి సంబరాలు చేసుకోవడం విడ్డూరమని అన్నారుకేసీఆర్ హయాంలో 11 సార్లు ఇచ్చినప్పుడు ఎన్నిసార్లు సంబరాలు చేసుకున్నాము అని అన్నారు రైతు భీమాగతంలో ఇచ్చే ఐదు లక్షలురూపాయలు బీమాను నేడు నిలిపివేయడాన్ని రైతుల కుమోసం చేసినట్టే అని అన్నారు



# శివాలయం ప్రాంగణంలో
# ఆయుర్వేద వైద్య శిబిరం.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 18 జులై 2025. చెన్నారావుపేట మండల పరిధిలోని శివాలయం ప్రాంగణంలో, వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి శిబిరంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ పర్వీన్ మినాజ్ బేగం వైద్య సిబ్బంది భాస్కర్ లు పాల్గొని, సీనియర్ సిటిజన్స్ కు , మహిళలకు సుమారుగా 95 మందికి వైద్య పరీక్షలు చేసి ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పర్వీన్ మాట్లాడుతూ, ఆయుర్వేద వైద్యం పురాతన కాలం నుండి ప్రాచుర్యంలో ఉందని, ఈ మందుల ను వాడటం వలన మానసిక , శారీరక రుగ్మతలను శాశ్వతంగా నయం చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయుర్వేదం వల్ల ఆరోగ్యాన్ని పదికాలాలపాటు పదిలంగా కాపాడుకోవచ్చని అన్నారు. ఈ శిబిరంలో సంఘ అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య, , వరంగంటి కుమారస్వామి, చందుల కృష్ణమూర్తి, తాళ్లపల్లి కొమ్మాలు,వరంగంటి మల్లయ్య, గట్ల కృష్ణ, ముత్యం సాంబయ్య, సిద్ధ కుమారస్వామి, మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం యువజన విభాగం ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం తనిఖీ

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండల కేంద్రములో బాలుర ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చాలీచాలని మధ్యాహ్న భోజనం పెడుతున్నారు అని కొన్ని పత్రికలో రావడంతో ఈ రోజు బిఆర్ఎస్వి, బిఆర్ఎస్వై ఆధ్వర్యంలో తనిఖీ చేసి అక్కడ ఉన్న పాఠశాల ఇంఛార్జి తో మాట్లాడి మరో సారి ఈ విధంగా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది.లిబిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలల్లో వేయిల సంఖ్యలో ఫుడ్ పాయిజన్ తో బాధపడిన విద్యార్థులను ఇప్పటి వరకు పాఠశాలలో అనేక సమస్యలతో మృతి చెందిన విద్యార్థులను పట్టించుకోని ప్రభుత్వంనేటి బాలలే రేపటి పౌరులుఅనే నినాదం మరిచి కనీసం విద్యాశాఖకు మంత్రి లేక విలవిలలాడిపోతున్న ప్రభుత్వ పాఠశాలలు అని అన్నారు.కార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ నారాయణపురం మండలం యూత్ అధ్యక్షులు అడెపు సురేష్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు పగిల్ల శ్రీకాంత్,బిఆర్ఎస్ మునుగోడు నియోజకవర్గం కార్యదర్శి గుమ్మాల ప్రవీణ్ కుమార్, నాయకులు నోముల సుకుమార్ రెడ్డి, తదితులున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో జరిగిన అవక తవకలను విచారించాలి







పంచాయతీ కార్యాలయం ముట్టడి చేసిన ప్రజలు.,. ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం ఖమ్మంపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పంపకంలో తీవ్రమైన అవినీతి జరిగిందని అర్హుల కంటే అనర్హులకే ఇళ్లు ఎక్కువగా కేటాయించారని పేదలమైన మేము రేకుల షెడ్యూల్లో, పట్టాలు కట్టుకొని నివాసముంటున్న వర్షానికి గాలి దుమ్ములకు ఇల్లు పడిపోయిన పేదలకు వృద్ధులకు వికలాంగులకు వంటరి మహిళలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదు పైగా గ్రామంలో అధికార పార్టీకి చెందిన పెద్ద మొత్తంలో పొలం ఉన్న ఉద్యోగస్తులు ఉన్న ట్రాక్టర్లు ఉన్న పక్క ఇల్లు ఉన్న అమెరికాలో జాబ్ చేస్తున్న కుటుంబాలకు గత ప్రభుత్వం హయాంలో ఇల్లు వచ్చిన వారికి ఇల్లు రావడం ఏమిటని గ్రామస్తులు నిరదీశారు. గ్రామంలో లబ్ధిదారులను ఎంపిక చేయడంలో గ్రామ సభ పెట్టకుండా విచారణ జరిపించకుండా అధికారులు ఇందిరమ్మ కమిటీ నాయకులు ఇలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలను తుంగలో తొక్కి ప్రవర్తించటం ఏమిటని ప్రశ్నించారు. ఇల్లు ఇస్తారనే నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే అర్హులకు ఇల్లు ఇచ్చి మమ్మల్ని హేళన చేయడం ఏంటని ప్రశ్నించారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళను మళ్ళీ విచారణ జరిపించి అనర్హులను తొలగించి అర్హులకు మాత్రమే ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి కి అందించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులు స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క స్పందించవలసిందిగా గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మంద సైదులు పాల్గొని ప్రసంగించారు. అర్హులైన పేదలకు ఇల్లు ఇచ్చేంతవరకు వారి పోరాటానికి సిపిఎం పార్టీ మద్దతు తెలియజేస్తుందని అండగా నిలబడుతుందని అన్నారు. గ్రామ నాయకులు బాజినేని వెంకట నరసయ్య అంగడాల అమరయ్య వడిత్య లాలు వైకుంఠపు వెంకటేశ్వరరావు తేజావత్ వజ్రమ్మ షేక్ మీరా బి ధనలక్ష్మి మరియు ఇతరులు ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వడ్డీ లేని రుణాలు అందరికీ అందించాలి
# ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని.. కందుకూరు మండలంలో వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి"రంగారెడ్డి జిల్లాలో వడ్డీ లేని రుణాల పేరుతో 16 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ప్రభుత్వం, మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మరియు మహేశ్వరం మండలాలకు చెరో కోటి రూపాయల వడ్డీ రహిత రుణాలను విడుదల చేసినట్లు చెప్పారు."అట్టి సంఘాలకు రెండు కోట్ల చెక్కులను మహేశ్వరం కందుకూరు సంఘాలకు చెక్కులను అందజేశారు కానీ గత ఐదేళ్లుగా వడ్డీ వసూలు చేసి, కేవలం రెండు సంవత్సరాల వడ్డీ లేని రుణాలను ప్రజలకు అందించడం భావ్యం కాదని మిగతా మూడు సంవత్సరాల వడ్డీ లేని రుణాలు కూడా తక్షణమే అందించాలని అని డిమాండ్ చేశారు.తదుపరి, గత ప్రభుత్వం ఇచ్చిన హామీలపై మండిపడ్డ సబితా "కోటి మంది మహిళల్ని కోటీశ్వరులు చేస్తానన్న మాట ఏమైంది? ఒక్కరినైనా కోటీశ్వరురాలిని చేశారా? అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేశారు" అంటూ తీవ్రంగా విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలు భారీగా పాల్గొన్నారు

# తెలంగాణ జిల్లాలో రెండు
# రోజులు వర్షాలు!



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్: జూలై: 18

రాష్ట్రంలో ఇవాళ, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రెండు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయంది. శుక్రవారం వరంగల్, మహబూబాబాద్, ఉమ్మడి నల్గొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో, శనివారం హనుమకొండ, వరంగల్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.




# విద్య సంస్థల బంద్ ను విజయవంతం చేయండి

ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్
ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట జూలై 18 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర విద్య సంస్థల బందు ను విజయవంతం చేయాలని కళాశాల విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్ ను విజయవంతం చేయాలని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదని రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8 వేల కోట్ల వరకు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ లో ఉందన్నారు అలాగే గురుకులాలలో ఈ మధ్యకాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఫుట్ పాయిజన్ అయి 48 మంది విద్యార్థులు చనిపోవడం జరిగిందన్నారు,గురుకుల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ లు ఇవ్వాలన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్నా కూడా రాష్ట్రంలో ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటుఅన్నారు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఈనెల 23న రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ ను నిర్వహించడం జరుగుతుంధని ఈ బందులో విద్యార్థులు మేధావులు అందరు పాల్గొని విజయవంతం చేయలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జస్వంత్, ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సమీర్ భరత్, గణేష్ ,రాజ్ కుమార్,అజయ్, సందీప్, ప్రతిమ,ప్రవళిక,అంజలి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగాఅవకాశంకల్పించండి



కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి రాథోడ్. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జులై 18:మెదక్ జిల్లా. శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ, ప్రస్తుతం శివంపేట మండల ఎస్టీ సెల్ అధ్యక్షునిగా కొనసాగడం జరుగుతుంది. మండల పార్టీ అధ్యక్షునిగా తనను నియమించాలని తిరుపతి రాథోడ్ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ సుహాసిని రెడ్డిలను కలిసి గిరిజన బిడ్డగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా అవకాశం కల్పించండి అని కోరడం జరిగింది.



## బోనాల సందర్భంగా ముస్తాబవుతున్న
# నల్ల పోచమ్మ దేవాలయం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ ఆషాడ మాస బోనాల పండగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ ధర్మకర్త ముద్దాపురం కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం జరగబోయే బోనాల ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని శ్రీ నల్లపోచమ్మ ఆలయాన్ని రంగులతో ముస్తాబు చేయిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులతో ఆలయ ప్రాంగణాన్ని చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ముద్దాపురం కృష్ణ గౌడ్ పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఆలయాన్ని తీరొక్క రంగులతో ముస్తాబు చేయిస్తూ విద్యుత్ దీపాలతో అలంకరించారు. బోనాల పండుగ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భవాని గురుస్వామి బి. భద్రయ్య, బి.విజయ్, మల్లేష్, పోతారాజు సన్నీ, సందీప్, ఐ డాల్స్ డెక్రెషన్ (బొమ్మలు) సతీష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 19 జూలై 2025

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పేద విద్యార్థులకు ప్రభుత్వం కళాశాలలపై దృష్టి సారించాలని ' కళాశాలలో సరైన టాయిలెట్స్ మరుగుదొడ్లు ప్రయోగశాలలు లేకపోవడం వాళ్ళ విద్యార్థులు ప్రయోగాలకు దూరమవుతున్న పరిస్థితి కోల్పోతున్నారు అని అందువల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులు వెనుకంజలో ఉంటున్నారని. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని కళాశాలలలో క్లాస్ రూమ్ లో ఫాన్స్, మరుగుదొడ్లు, ప్రహరీగోడలు సరిగ్గా లేక విద్యార్థుల అవస్థలు పడుతున్నారు. వర్షాకాల నేపథ్యంలో కళాశాలల భవనములు శిథిలావస్థలకు వచ్చాయని,సమస్యల వలయంగా మారుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదవక పోవడం అడ్మిషన్లు కరువు అవడం,వీటికి ప్రధాన కారణం అని అన్నారు.ఇప్పటికైనా జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నత అధికారి డి.ఏ.ఈ.ఓ హెచ్.వెంకటేశ్వర్లు'స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్యను విద్యార్థులకు అందేలా చూడాలని ప్రభుత్వ కళాశాలల సమస్యలు పరిష్కరించాలని లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మిస్తామని ప్రభుత్వాన్ని తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో నాయకులు వి.భార్గవ్. ఎం.రాహుల్.డి.ప్రణయ్ మహేష్ జి.గీతాంజలి శైలు.తదితరులు పాల్గొన్నారు.



# కొలాన్ గూడా లో.. భారీ వర్షం

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండలం కోలాన్ గూడా గ్రామంలో.. భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.. దాదాపు నాలుగు గంటల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం. ఈ యొక్క వర్షం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు మరోవైపు గ్రామంలో ఉన్న.. పురాతనమైన ఇండ్లు కూలిపోయే అవకాశం ఉందని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. అంతేకాకుండా సురక్షితమైన ప్రాంతాలకు చేరుకోవాలని కోరుకుంటున్నారు.. కందుకూరు మండల కేంద్రంలోని భారీ వర్షం మొట్టమొదటిసారిగా పడటం రైతన్నలకు ఒక పండుగ వాతావరణంగా మారింది అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి.. ప్రాతనమైన ఇండ్లలోకి వాటర్ రావడంతో సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని గ్రామస్తులు తెలియజేస్తున్నారు







## మహిళ కామ్రేడ్ భూమిక పుస్తక ఆవిష్కరణలో పాల్గొన్న ప్రేమ్ కుమార్ గౌడ్

### అమరవీరుల త్యాగాలు మరువలేనివి.. ప్రేమ్ కుమార్ గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో... మహిళ కామ్రేడ్ విజయలక్ష్మి భూమిక పుస్తక ఆవిష్కరణ లో పాల్గొన్న ప్రేమ్ కుమార్ గౌడ్.. మహిళ కామ్రేడ్ విజయలక్ష్మి భూమిక పుస్తకావిష్కరణ చేయించిన అమరవీరుల సంఘం బందు మిత్రులు.. కుటుంబ సభ్యులు తండ్రి సాయిలు గౌడ్ సోదరుడు యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ అక్కలు కృష్ణవేణి సునీత బావ రాజేందర్ గౌడ్ తమ్ముడు అనిల్ యొక్క కార్యక్రమంలో సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో హైదరాబాద్ లో నిర్వహించడం జరిగింది




## ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముస్లిం మైనార్టీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీల కోసం మైనార్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణమునకు ఎచ్ఎండిఏ నిధులతో నిర్మాణం జరుగుతుందని దీనికి మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైనదని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మ మైసయ్య తెలిపారు.ఈ యొక్క కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో భాగంగా శుక్రవారం నాడు భవన స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ స్లాబ్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులుపాల్గొన్నారు.కమ్యూనిటీ హాల్ ను మంజూరి చేయించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ముస్లిం మైనార్టీ సోదరులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృత్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ ఆదిమహా విష్ణు దేవాలయ ఛైర్మన్ వరకాంతం జంగారెడ్డి,సురుగు శ్రీనివాస్ శ్రీ సీతారామచంద్ర స్వామీ దేవాలయ ఛైర్మన్ పన్నాల రాజు రెడ్డి మాజీ సర్పంచ్ వరకాల మహేందర్ గౌడ్,మాజీ అద్యక్షులు రాసాల జంగయ్య,కుంటి పాపయ్య, అజరత్,మాజీ వార్డు మెంబర్ జాంగీర్ బొమ్మ సాలయ్య,చీమర్ల లింగస్వామి,ఊదరి రమేష్,జమ్మల్ల రాములు,బొమ్మ రాములు,గోరె తదితరులు పాల్గొన్నారు.



## బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులుగా మిట్టపల్లి కిషోర్ నియామకం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం చింతకాని మండలం వందనం గ్రామం నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అసెంబ్లీ ఇన్చార్జ్ దారెల్లి రమేష్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిధులు గా రాష్ట్ర కార్యదర్శి పల్లెపొంగు విజయ్ కుమార్ రాష్ట్ర ఈ సీ మెంబర్ కర్రి కృష్ణ, జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు లు పాల్గొన్నారు.వీరు మాట్లాడుతూ మధిర నియోజకవర్గం లో బహుజన్ సమాజ్ పార్టీ నిర్మాణాన్ని బూత్ స్థాయి వరకు పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా రాబోవు స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మధిర నియోజకవర్గం షెడ్యూల్ కులానికి రిజర్వేషన్ ఉన్నా ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దళితుడు అయినా కూడా ఈ నియోజకవర్గంలో ఏదో ఒక గ్రామంలో ప్రతిరోజు దళితుల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయి.కావున ఈ దాడులు ఆగాలంటే మనువాద పార్టీలలో పనిచేసే దళితులను కాకుండా బహుజన సమాజం కోసం పని చేసే బహుజన్ సమాజ్ పార్టీ నాయకులను గెలిపించుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో మధిర నియోజకవర్గ అధ్యక్షులుగా మిట్టపల్లి కిషోర్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు గట్టి గుండె జకరయ్య, శ్రీనాథ్ రవి సంతోష్ కుమార్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి మైనారిటీ మహిళ లబ్దిదారులకు కుట్టుమిషిన్ల పంపిణి




ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి హైదర్ నగర్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాపకంగా చేపడుతున్న ఇందిరా మహిళ శక్తి ద్వారా మైనారిటీ మహిళ అర్హులకు జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో 200 కుట్టుమిషిన్ల పంపిణి చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ సందర్భంగా కొలను హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.... మహిళలను ఆర్థికంగా అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రణాళికతో ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో జరిగిన ఆషాడమాసం అమ్మవారి బోనాల ఉత్సవాల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల కష్టాలను తలచుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆమె మాట్లాడుతూ, ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, ఇచ్చిన హామీలను ఒక్కటైనా నెరవేర్చలేదు. ప్రజల్ని మోసం చేయడం కొనసాగిస్తోంది. మరోవైపు వర్షాభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అమ్మవారి ఆశీస్సులతో వర్షం కురిపించి, రైతులకు ఉపశమనం కలిగించాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో బాలాపూర్ సీనియర్ నాయకులు ఒంగేటి లక్ష్మీ లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజి రఘునందన్ చారి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, జూకంటి సురేష్ గౌడ్, తిమ్మిని గిరేష్, మున్నా మామ, వంగేటి అశ్విన్ రెడ్డి, అరవింద్ గౌడ్, రిథున్ రెడ్డి, హరి గౌడ్, మోర కృష్ణ మహేశ్వరం నియోజకవర్గంలో నుంచి నలుమూలల నుంచి తరలివచ్చిన తదితరులు పాల్గొన్నారు.సమ మహేందర్ రెడ్డి, షేర్ రామన్ , వెంకట్ రాజ్ రెడ్డి , చింటు, పల్స కిరణ్ గణేష్ గౌడ్,పొన్న ప్రశాంత్, రేవంత్ రెడ్డి,ఆర్కల్ సన్నీ గౌడ్, అంజి, వరుణ్,బిఆర్ఎస్ పార్టీ యూత్ సెక్రటరీ కందుకూరు మండల్ పల్స కిరణ్ గణేష్ గౌడ్ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు





## చౌటుప్పల్ లో వందపడకల ఆసుపత్రి త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ లోని నిర్మాణంలో వున్న ప్రభుత్వ వంద పడకల హాస్పిటల్ ను డివైఎఫ్ఐ నిర్మాణంలో ఉన్న ఆసుపత్రిని పరిశీలించిన తర్వాత మాట్లాడుతూ జూన్ 7 తారీఖున 2023న రెండు సంవత్సరాలు గడుస్తున్న 50 శాతం పనులు కూడా పూర్తి కాకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు సదరు కాంట్రాక్టర్ను సంప్రదిస్తే 12 కోట్ల రూపాయల ఒకాయిలు పెండింగ్లో ఉన్నాయని బకాయిలు ఉండడంతో పనులు నత్తనడకన నడుస్తా ఉన్నాయని అన్నారు చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఉండడంతో సరైన వైద్య సదుపాయం లేక ఈ ప్రాంత ప్రజలు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ పట్టణానికి వెళ్తా ఉన్నారని అన్నారు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తే వేలల్లో లక్షల్లో దండుకుంటా ఉన్నారని అన్నారు వంద పడకల ఆసుపత్రి పూర్తయితే పేద ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంటుందని అన్నారు తక్షణమే పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేసి వంద పడకల ఆసుపత్రిని పూర్తిచేయాలని డివైఎఫ్ఐగా డిమాండ్ చేశారు పరిశీలించిన వారిలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు నత్తి నరేష్, నాయకులు పల్లె శివకుమార్, బొమ్మ గాని వెంకన్న, బందారు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన ఏ డి ఏ విజయచంద్ర



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలంలోని మధిర మడుపల్లి నిదానపురం సిద్దినేనిగూడెం గ్రామాల్లోని వివిధ ఎరువుల దుకాణాలను మధిర ఏ డి ఏ విజయ చంద్ర తనిఖీ చేయడం జరిగింది. ఎరువుల డీలర్లు స్టాక్ రిజిస్టర్ ఫార్మర్ సేల్ రిజిస్టర్ బిల్ బుక్ ఇన్వాయిస్ లను పరిశీలించడం జరిగింది. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని మరియు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలియజేయడం జరిగింది. ఎరువుల డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అలానే ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# గ్రామీణ ప్రాంత ప్రభుత్వ విద్యావ్యవస్థను భలోపేతం చేయాలి

## డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బాకీ చంద్ర భాను.



మద్దూరు మండలం::ప్రజాగొంతుక ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై:18:సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, రెబర్తి గ్రామం, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో, డి.టి.ఎఫ్ మండల కార్యవర్గ సమావేశం, శుక్రవారం రోజు సాయంత్రం, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బాకీ చంద్ర భాను అధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గ్రామీణ ప్రాంతంలోని విద్యా వ్యవస్థ పట్ల సరియైన ఆదరణ లేక నిరాదరణకు గురైతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలోనూ విద్యార్థిని విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక అనేక అవస్థలు పడుతున్నారని, వారికి వెంటనే ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పించి ప్రభుత్వ విద్యను మెరుగుపరచవలసినటువంటి బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు సరైన స్పందన లేకపోవడం అనేది విడ్డూరంగా ఉందని, ఉపాధ్యాయులకు రావలసినటువంటి డి.ఏ లను విడుదల మరియు పి.ఆర్సి నివేదికను తెప్పించుకోవాల్సిందిగా, అదేవిధంగా హెల్త్ కార్డులను ఉపాధ్యాయుల కాంట్రిబ్యూషన్ తో విడుదల చేయవలసిందిగా, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వర్క్ అడ్జస్ట్మెంట్ లో భాగంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి పాఠశాలలో ఉపాధ్యాయులను డిస్టర్బ్ చేయకుండా వారినీ అదేవిధంగా కొనసాగించాలని ఇదే సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో అనేకమంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుంచి చేరిన సందర్భంగా వారిని కదిలించకపోవడం మంచిదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సింలు, ప్రధాన కార్యదర్శి మల్లేశం, కార్యవర్గ సభ్యులు సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ఎ జెండా నే మా ఏజెండా మిమ్మల్ని కడుపులో పెట్టుకొని చూసుకుంటాం





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా కోల్ బెల్ట్ న్యూస్ శుక్రవారం కాసిపేట రెండవ గని లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించినారు ముఖ్య అతిథిగా ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కె సమ్మయ్య హాజరై కార్మికుల సమస్యలపై మాట్లాడుతూ జులై 9 న జేఏసీ కార్మిక సంఘాల ఒక్కరోజు సమ్మె పిలుపుమేరకు సమ్మెను విజయవంతం చేసిన ఉద్యోగులందరికీ ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి ఎన్నికలలో గుర్తింపు సంఘంగా గెలిచిన తర్వాత యాజమాన్యంతో స్ట్రక్చర్ మీటింగులు ఏర్పాటు చేసి కార్మికుల కోసం సీబీస్ సి స్కూల్ ఏర్పాటు చేయడం, డిస్మిస్ అయిన జే ఎం ఈ టి మిగతా ఉద్యోగులందరినీ వన్ టైం సెటిల్మెంట్ కింద అవకాశం కల్పించాలని కోరడం జరిగిందన్నారు, మైనింగ్ స్టాప్ సోదరులకు షూటేబుల్ జాబ్ ఇవ్వాలని, పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ కార్మికులకు చెల్లించాలని, కార్మికులు ఎదురుచూస్తున్న సొంతింటి పథకాన్ని త్వరగా అమలు పరచాలని, యాజమాన్యాన్ని కి తెలియజేయడమైనదని ఇవన్నీ కూడా ఒక చట్టబద్ధతా ద్వారా జరగాల్సి ఉంది అన్నారు.. ఇది తెలువని కొన్ని కార్మిక సంఘాలు వారి సొంత లాభం కోసం ఏఐటియుసి సంఘ న్ని విమర్శిస్తూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఇకనైనా ఇలాంటి తప్పుడు ఆరోపణలను మరిచి కార్మిక వర్గానికి మేలు జరిగే హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ చేసే పోరాటంలో కలిసి పని చేయాలన్నారు. వివిధ యూనియన్ లో పనిచేసిన కార్మికులు 20 మంది ఏఐటియుసి లో చేర్చుకున్నారు.సిద్ధం శ్రీను..శ్రీనివాస్.. గోళం శ్రీనివాస్.సాయికుమార్.శ్రీకాంత్.అశోక్ గౌడ్. శశిధర్ రెడ్డి. .రూపేష్. సంతోష్.సాయి తేజ్. జీవన్..బానోత్. బసు భూక్యా వీరన్న.భూక్యా. నాగరాజు టెకం. సంతోష్. సోమారం. శేషి కుమార్. రవి తేజ.అజయ్. అజ్మీరా. నరేష్ రాజశేఖర్ అనంతరం కాసిపేట-2 గని లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంబంధిత గని మేనేజర్ జి. లక్ష్మీనారాయణకు కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రెటరీ తాగం మల్లేష్, సీనియర్ నాయకులు చిప్ప.నరసయ్య, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రెటరీ దాసరి తిరుపతి గౌడ్, గని కమిటీ ఉపాధ్యక్షులు నరసయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వెంకటేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వివాహ ఆహ్వాన పత్రికను అందించిన

# లక్కిరెడ్డి సుధాకర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఈ నెల 30 నా విజయవాడ నోవాటేల్ హెూటల్ లో సంధ్యమోటార్స్ అధినేత లక్కీరెడ్డి సుధాకర్ రెడ్డి వేంకటరమణ దంపతుల కూతురు వివాహనాకి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మధిర శాసనసభ్యులు మల్లు బట్టి విక్రమార్క ని మరియు రాష్ట్రరెవిన్యూ గృహనిర్మాణ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి వివాహఆహ్వాన పత్రిక ను అందిచడం జరిగింది. ఈ వివాహఆహ్వానంకు తప్పకుండ రావాలని వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిద్దినేనిగూడెం సొసైటీ చైర్మన్ కటికల సీతారామిరెడ్డి డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వర రెడ్డి ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీమండలఅధ్యక్షులు సుధాకర్ రెడ్డి భాష ప్రశాంత్ తదితరులు పాలొగొన్నారు.



# ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ

గండీడ్ జూలై 18 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన నోటు పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి విద్యార్థులకు అందించడం జరిగింది. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నారు. కాబట్టి పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి,ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, బి. మల్లేష్, కె. వెంకటయ్య, కె. సికిందర్ పాల్గొన్నారు.



# పోషమ్మ గుడికి రాంరెడ్డి భారీ విరాళం

షాద్‌నగర్, జూలై 18 (ప్రజా గొంతుక)కేశంపేట మండలానికి చెందిన లింగంధన గ్రామంలో నిర్మాణం జరుగుతున్న పోషమ్మ తల్లి గుడికి ఊరివాడి ఆదరణ లభించింది. మాజీ సర్పంచ్ ఎడమ రాంరెడ్డి ఆలయ నిర్మాణానికి ?1,02,116 (ఒకలక్ష రెండువేల నూట పదహారు రూపాయలు) విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ,గ్రామదేవతగా పూజించే పోషమ్మ తల్లికి గుడి నిర్మాణం అనేది మన ఊరి గొప్ప పని. రాంరెడ్డి వంటి దాతలు గ్రామ సమిష్టి అభివృద్ధికి మార్గదర్శకులు. ఇది మిగతా వారికి ప్రేరణ కలిగించే ఉదాహరణ," అని తెలిపారు.దాత ఎ. రాంరెడ్డి మాట్లాడుతూ,"ఈ ఊరు, ఈ తల్లి ఆశీస్సులే నన్నీ స్థితికి తీసుకువచ్చాయి. ఇది నా బాధ్యత అని భావించి విరాళం అందజేశాను. ఇది నాది కాదు%ౌ% పోషమ్మ తల్లికి సమర్పించిన నైవేద్యం," అని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో కావాలి గుమ్మడయ్య, నాగిళ్ళ చిన్న రామస్వామి, ఎన్. పెద్ద కృష్ణయ్య, ఎన్. జంగయ్య, ఎన్. కృష్ణ, ఎన్. సురేందర్, ఎన్. భాస్కర్, ఎన్. బాలస్వామి, ఎన్. ఇస్తరి, ఎన్. బాలయ్య, ఎన్. చంద్రయ్య, ఎన్. బాబు, ఎన్. నరసింహ, ఎన్. చెన్నయ్య, ఎన్. శ్రీశైలు, పంది శ్రీనివాస్ రెడ్డి, కె. సత్యనారాయణ రెడ్డి, నాగిళ్ళ విష్ణు, నెల్లికంటి అంజయ్య, ఎన్. ఇస్తరి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

# జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పల్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించి తెలంగాణ రాష్ట్రానికి తనమానికంగా ఉంచారు. చౌటుప్పల్ బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డిఆద్వర్యములొ నిర్వహించారు.మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, చిన్నం బాలరాజు,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,తాడూరు పరమేష్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ ఢిల్లీ శంకర్ రెడ్డి కొత్త పర్వతాలు యాదవ్ ఆరుట్ల లింగస్వామి సతీష్ గౌడ్ కానుగు బాల్ రాజ్ బొంగు మల్లేశం గౌడ్ అతర్ పాషా మునీర్ చెన్నగోని మహేష్ గౌడ్ మెట్టు మహేశ్వర్ రెడ్డి,గోశిక భాస్కర్ బండ శ్రీకాంత్ కొయ్యడ శేఖర్ గౌడ్, కానుగు శివ చింతల మహిపాల్ రెడ్డి విజయ్ చౌదరి రాకేష్ చాంద్ పాషా మహేష్ జింక ఆంజనేయులు తెగుళ్ల బాలకృష్ణ దోర్నాల నరేష్ మునుకుంట్ల సత్యనారాయణ చింటూ శివ మున్న రాజారత్నం సుంకరి శ్రీకాంత్ నాగరాజు పరశురాం ముదిగొండ వెంకటేశం చిలువేరు వెంకటేశం పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు ఎన్నిక



గండీడ్ జులై 18ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని జంగం రెడ్డిపల్లి, గండీడ్,కొమిరెడ్డిపల్లి గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. జంగం రెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కోస్గి మొగులయ్య,గండీడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వేపూరి చిన్న హన్మయ్య,బాబ్రీ,కొమిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రాజు లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ చేపట్టే కార్యక్రమాలను నిర్వర్తిస్తూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో. గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు నరసింహారావు, పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, వెంకన్న గౌడ్, వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హరిందర్ రావు,భగవంతు రెడ్డి, గుముడాల చెన్నప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 19 జూలై 2025

# ఈ నెల 23 న విద్యాసంస్థల కు బందు పిలుపునిచ్చిన

## వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శుక్రవారం వామపక్ష పి డి ఎస్ యు జిల్లా కార్యాలయం మార్క్స్ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించినారు విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 23న తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బంద్ ను విజయవంతం చేయాలనీ పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు ధాగం శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్, ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని అధికారంలోకి వచ్చిన ఈ రేవంత్ రెడ్డి సర్కార్ 2 సంవత్సరాలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపొగ కనీసం విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమీక్షా నిర్వహించకుండా ఇప్పటివరకు విద్య శాఖ మంత్రిని నియమించకుండా,ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రవేట్, కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులుస్తూ పేద,మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రకు తెరలేపిందాన్నారు.ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ,ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు.ఇప్పటికై ప్రభుత్వం స్పందించి,పెండింగ్ బకాయిలు పెట్టకుండా,విద్యా రంగంలో ఉన్న అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ,ఫీజు నియంత్రన చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలన్నారు. జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23 న తలపెట్టిన విద్య సంస్థల బంద్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని బంద్ ను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు పి.సికిందర్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి నిఖిల్, ఏఐఎస్ఎఫ్డి పి.వెంకటేష్, ఏఐఎస్బి జిల్లా నాయకులు సుమంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

## చేసిన మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్



ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నేత, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి రెడ్డి లబ్ధిదారులకు అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ పథకం అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని వైద్యం చేసుకున్న ప్రతి దరఖాస్తుదారునికి లబ్ది చేకూరేలా కృషి చేస్తున్నారని అన్నారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల కాలంలో 1)మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 2) గ్యాస్ సబ్సిడీ 3) 200 యూనిట్ల ఉచిత కరెంటు 4) ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ,5) రైతు భరోసా6) యువతకు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు7) హాస్టల్లో విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలపెంపు 8) తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ 9) ఇందిరమ్మ ఇళ్ల మంజూరు10) అర్హులందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ 11) ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీ తీర్మానం 12) బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు ఆర్డినెన్స్ ఇలా గొప్ప అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అన్నారు , త్వరలోరానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా ప్రియతమ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్,,గ్రామ శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్,బోయినపల్లి అరుణ్ కుమార్,నాయకులు మాజీ ఎంపిటిసి బద్దం కొండల్ రెడ్డి,మాధగొని శేఖర్ గౌడ్, బోయ అంబేద్కర్,వీరమల్ల సత్తయ్య గౌడ్,ఊదరీ శ్రీనివాస్, కడగంచి జనార్ధన్,పల్లె వెంకటేష్ గౌడ్,నందగిరి పరమేష్ గౌడ్,బోయ యాదయ్య,,గూడూరు బాలవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,చెక్కులు మంజూరైన లబ్ధిదారులు1) నందగిరి జ్యోతి (60 వేలు) రెడ్డి బావి, 2) ఆనగంటి అనిత (37వేలు) పంతంగి, 3) గుత కాంతారెడ్డి (20వేలు) జై కేసారం,4) గూడూరు యాదిరెడ్డి (60 వేలు) పెద్ద కొండూరు, 5) ముప్పిడి సత్తయ్య (16,500) పెద్ద కొండూరు,

# ప్రైమరీ హెల్త్ సెంటర్ క్యాంపులో జిహెచ్ఎంసి సిబ్బందికి పరీక్షలు,



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు జులై 18,ఈరోజు పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు పట్టణంలో ఉన్న జిహెచ్ఎంసి మల్టీపర్పస్ హాల్ లో జిహెచ్ఎంసి అన్ని విభాగాల సిబ్బంది ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని రామచంద్రపురం ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ కల్పన మరియు వారి టీమ్ ద్వారా ఏర్పాటు చేసిన మెడికల్ హెల్త్ క్యాంపు లో డిసి సురేష్,ఏఎంఒహెచ్ విజయ్ మోహన్,ఎస్ఎస్ పవన్ తో కలిసి పరిశీలించి, మెడికల్ క్యాంపులో పాల్గొన్న స్థానికకార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ యాదవ్, జిహెచ్ఎంసి కార్మిక సిబ్బందికి పలువురికి మందులిచ్చి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న కార్పొరేటర్ .

# ఘనంగా జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చారు కేక్ కట్ చేసి జగదీశ్వర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతిరావు నాయకులు ధనుంజయ మేకల వెంకటరెడ్డి అయితగోని కృష్ణ గౌడ్ సైదిరెడ్డి జి ఎల్ ఎన్ రెడ్డి పామనగుండ్ల వెంకన్న వేముల యాదయ్య రాకేష్ రెడ్డి కన్నెబోయిన అంజయ్య ఐతరాజు నాగరాజు నాగేశ్వరరావు రామారావు సిరాజ్ ఖాన్ బచ్చనబోయిన శ్రీను మామిడిసుధాకర్ నరేష్ చంద్రయ్య గిరి రాములు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి

## రాష్ట్ర కార్యదర్శిగా కోల కరుణాకర్ ముదిరాజ్



ప్రజా గొంతుక న్యూస్, (జులై 18)సూర్యాపేట: తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్)మండలం కందగట్ల గ్రామానికి చెందిన కోల కరుణాకర్ ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సుంకరబోయిన మహేష్ ముదిరాజ్ నియామక పత్రాన్ని శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా కోల కర్ణాకర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ లు కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ముదిరాజుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ముదిరాజుల్లో రాజకీయ చైతన్యం కల్పిస్తూ రాజ్యాధికారం వచ్చేలా వారిని భాగస్వాములను చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో నియమించిన రాష్ట్ర అధ్యక్షులు సుంకర బోయిన మహేష్ ముదిరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

# తొమ్మిది వందల మంది విద్యార్థులకు టై,బెల్ట్ మరియు ఐడెంటిటీ కార్డులు విరాళం.



మద్దూరు మండలం::ప్రజాగొంతుక ప్రతినిధి::(ఏలూరి,బాలకృష్ణ) జులై:18:సిద్దిపేట జిల్లా, దూల్మిట్ట మండలంలోని పదకొండు ప్రాథమిక పాఠశాలలో, రెండు ప్రాథమికోన్నత పాఠశాలలో, నాలుగు ఉన్నత పాఠశాలలో మరియు కే.జీ.బీ.వీ దూల్మిట్ట పాఠశాలలోని, దాదాపు తొమ్మిది వందల మంది విద్యార్థిని,విద్యార్థులకు తొంబై వేల రూపాయల ఖర్చుతో టై,బెల్ట్ మరియు ఐడెంటిటీ కార్డులను జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్ ఇవ్వడం జరిగిందని, దూల్మిట్ట విద్యాశాఖ అధ్యక్షుడు ఎం, మీనాంజనేయులు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ పక్షాన వారు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. వారి సహకారాన్ని మండల విద్యాశాఖ ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటుందని అన్నారు.

# ఎఐబిఎస్ఎస్ జిల్లా మీడియా కోఆర్డీనేటర్ గా వీరన్న నాయక్



ప్రజా గొంతుక న్యూస్, (జులై 18)సూర్యాపేట: ఆల్ ఇండియా బంజార సేవా సంఘ్ సూర్యాపేట జిల్లా మీడియా కోఆర్డీనేటర్ గా గుగులోతు వీరన్న నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం రాత్రి జిల్లా కేంద్రంలోని బంజార భవన్ లో జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఎఐబిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లోనావత్ పాండు నాయక్, సీనియర్ నాయకులు ధరావత్ వీరన్న నాయక్, జిల్లా అధ్యక్షులు గుగులోతు నాగు నాయక్ ల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వీరన్న నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా కమిటీల సహకారంతో జిల్లాలో సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. సంఘం చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లో తీసుకేళ్లేలా పని చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు సపావత్ రాములు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లోనావత్ పాండు నాయక్, సీనియర్ నాయకులు ధరావత్ వీరన్న నాయక్, జిల్లా అధ్యక్షులు గుగులోతు నాగు నాయక్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎఐబిఎస్ఎస్ నాయకులు, బంజార ఉద్యోగ సంఘం నాయకులు వీరన్న నాయక్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకుదాతల సహాయం అభినందనీయం ఎస్సై మధు.



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు.. మండలంలోని బొల్లారం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జిల్లా కాంగ్రెస్ నాయకుడు వెలగపూరి కర్ణాకర్ రావు 50వేల రూపాయల విలువైన డెస్క్ బెంచీలు విద్యార్థులకు బ్యాగులను ఎస్ఐ చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎస్సై పసుపులేటి మధు మాట్లాడుతూ పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహాయం అభినందనీయమని అన్నారు గతంలో మూతపడ్డ పాఠశాల తెరుచుకొని నేడు విద్యార్థుల సంఖ్యను పెంచుకోవడంలో ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు మండల విద్యాధికారి నోముల యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం చేస్తున్న కృషితో పాటు దాతల భాగస్వామ్యం మంచి ఫలితాలు వస్థాయని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకుడు వెలగపూడి రాంబాబు రావు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంపాల అనిల్ కుమార్ ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలను పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి





ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్లాస్ రూముల కొరత ఉండడంతో గత వారం రోజుల క్రితం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు .సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కళాశాలలో ఉన్నటువంటి ఇబ్బందులను వారి దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్నటువంటి రెండు గదులను పరిశీలించి వాటిని డిగ్రీ కళాశాల కేటాయించవలసిందిగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆదేశించగా సానుకూలంగా స్పందించి డిగ్రీ కళాశాలకు ఉపయోగించుకోవడానికి అంగీకరించారు... జూనియర్ %ఉ% డిగ్రీ కళాశాలలో పరిశీలించడానికి వెళ్ళినా సబితా ఇంద్రారెడ్డి అక్కడ క్లాస్ రూమ్ లో విద్యార్థినీ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు తో మాట్లాడుతున్న క్రమంలో కొందరు ఆర్టీసీ బస్సుల వల్ల ఇబ్బందిగా ఉన్నట్టు చెప్తూ కాలేజీ దగ్గర బస్సులు ఆపకుండా మహేశ్వరం చౌరస్తా పై ఆపడం వల్ల అక్కడినుండి కాలేజీ వరకు నడుచుకుంటూ రావాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తపరిచగా, డిపో మేనేజర్ తో మాట్లాడి ఇక్కడ రిక్వెస్ట్ బస్ స్టాఫ్ ను ఏర్పాటు చేస్తానని విద్యార్థిని విద్యార్థులకు చెప్పారు...కీ'శే' చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం మండలం ఈనెల 9వ తేదీన జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన దిల్వార్ గూడ మాజీ సర్పంచ్ లికీ'శే' పరిగి చంద్రశేఖర్ రెడ్డి సతీమణి కుమారుడు కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ మీ కుటుంబానికి మేము మా పార్టీ నాయకులు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చిన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు .సబితా ఇంద్రారెడ్డి తోపాటు.. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంత్రి రాజేష్ , లచ్యా నాయక్, కాడమోని ప్రభాకర్, మోతిలాల్ , వెంకట్ రాజిరెడ్డి , విద్యాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వం స్కాలర్షిప్ విడుదల చేయాలి

అప్పులు చేసి కళాశాల పీజులు కట్టాము కాబట్టి ప్రభుత్వం స్కాలర్షిప్ లు విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి



గత 6 సం. రాల నుంచి నిరుపేద విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిపు బకాయిల కోసం ఎదురుచూపులు. జిల్లా బి.ఎడ్,డి.ఎడ్ సంఘం సభ్యులు ఘంటసాల పెంటయ్య.

కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో జిల్లా బి.ఎడ్,డి.ఎడ్ సంఘం సభ్యులు ఘంటసాల పెంటయ్య పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో గత 6 సం.రాల నుంచి నిరుపేద విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిపులు రాలేక ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నిరుపేద కుటుంబాలకు చెందిన విధ్యార్లులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయలేక గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు.ఈ విషయంపైన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే ఫీజు రీయింబర్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరినారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు ఇవ్వాల్సిన దాదాపు 7 కోట్ల పైగా బకాయిలున్నాయని, అన్నారు.స్వరాష్ట్రం వస్తే నిధులు, నియామకాలు వస్తాయని విద్యార్థులు కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో విద్యార్లులకు మొండి చేయి చూపడం చాలా విడ్డురం అన్నారు.ఫీజు బకాయిలు సరిగా విడుదల చేయకపోవంతో కళాశాల యాజమాన్యాలు విధ్యార్థులను ఫీజులు కట్టాలని వేధిస్తున్న పరిస్థితి కనిపిస్తోందని తెలిపారు.ఇప్పటికైనా ఈ కొత్త ప్రభుత్వం ఉన్నత విద్య పై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యార్థులను అందుకోవాలన్నారు.ముఖ్యంగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయాలని తెలిపారు.

# ప్రభుత్వ స్థలాల కబ్జాపై బీజేపీ ఆందోళన

## కళాశాల స్థలాన్ని రక్షించండి




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలం అన్యాక్రాంతం కావడాన్ని నిరసిస్తూ బీజేపీ అచ్చంపేట శాఖ ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్‌ను కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో ఎందరో విద్యార్థులు చదివిన ఈ కళాశాల ప్రస్తుతం శ్రీశైలం రోడ్డుపై కొనసాగుతున్నదని, కాగా పాత కళాశాల స్థలం కోట్లాది రూపాయల విలువైనదని చెప్పారు. తాజాగా ఆ భూమిని కొంతమంది అక్రమంగా తమ పేర్లపై బదలాయించుకున్నారని ఆరోపించారు.బీజేపీ నాయకులు ప్రభుత్వ అధికారులను కలసి, ఆ స్థలాన్ని ఆక్రమించుకున్న వారికి ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని, తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.'ఎన్నో సంవత్సరాలుగా కళాశాల పేరిట ఉన్న భూమి ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తుల పేర్లకు ఎలా మారింది..? దీనికి బాధ్యులెవరు? స్థానిక ఎమ్మెల్యే, అధికారుల పాత్ర ఏమిటి?" అని వారు ప్రశ్నించారు. కళాశాల స్థలాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనని, లేకపోతే ప్రజల సమక్షంలో వారి నిర్లక్ష్యం బయట పడుతుందన్నారు. ఈ స్థలం కళాశాల ముందు భాగమని పేర్కొంటూ, "ఈ భూమిని కబ్జా చేస్తే కళాశాల మూసివేస్తారా?" అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంగా అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతోందని చెబుతూనే, మరోవైపు ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయంటే అది విరోధాభాసమని విమర్శించారు.'కళాశాల పరిరక్షణ సమితి" పేరిట ఉద్యమం ప్రారంభించనున్నట్లు ప్రకటించిన బీజేపీ నాయకులు, త్వరలో ఇతర ప్రభుత్వ భూములపై జరుగుతున్న అక్రమాలన్నింటినీ ఆధారాలతో సహా వెలుగులోకి తేవాలని తెలిపారు. అధికారులెవరూ ప్రలోభాలకు లోనవ్వకూడదని, లేకపోతే చట్టపరమైన పరిణామాలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాత్లావత్ మంగ్యా నాయక్,రేణయ్య,మండికారి బాలాజీ,బల్మూర్ జానకి, పట్టణ అధ్యక్షుడు గండు శ్రీనివాసులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ బండారు రామచంద్రయ్య, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందూలాల్, అధ్యక్షుడు శివచంద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శి అంతటి వెంకటేష్, మాజీ జిల్లా కార్యదర్శి బట్టి జగదీష్ గౌడ్, భయ్య రాజులు, తదితరులు పాల్గొన్నారు.



# కుల్కచర్లలో భక్తిశ్రద్ధలతో గ్రామ దేవత పోచమ్మ బోనాలు

కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో గ్రామ దేవత పోచమ్మ తల్లికి అంగరంగ వైభవంగా ఆశాడమాసం బోనాలు ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.దేవాలయ ప్రాంగణంలో పువ్వులతో,పచ్చని తోరణాలతో యువకులు అలంకరించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రీ శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారికి గ్రామంలోని మహిళలంతా భక్తిశ్రద్ధలతో కోడిపుంజులతో బోనాలు సమర్పించారు. మహిళలు తెలంగాణ సాంప్రదాయ బద్ధంగా మట్టి కుండలో అమ్మవారికి నైవేద్యం సమర్పించి వారి యొక్క మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సంవత్సరము కూడా వర్షాలు బాగా పడి రైతులు మంచి పంటలు పండించుకొని అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, దళిత సంఘం నాయకులు, యువకులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

## కేటీఆర్ తదితర ప్రముఖులతో కలిసి రాము యాదవ్ కు పరామర్శ



ప్రజా గొంతుక /ఖమ్మం/ జూలై /18/07/2025 బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ఐటీఎల కాంగ్రెస్ కార్యకర్తల దాడిలో గాయపడిన గౌతమ్ నగర్ కార్పోరేటర్ సునీత భర్త రాము యాదవ్ ను పరామర్శించారు.ఆషాఢ మాసం బోనాల జాతర చెక్కుల పంపిణీ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ లో రాము యాదవ్ తదితర బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి దిగిన విషయం తెలిసిందే. కేటీఆర్ తన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పర్యటనను పూర్తి చేసుకుని శుక్రవారం సాయంత్రం హెలికాప్టర్ ద్వారా బేగంపేట విమానాశ్రయం చేరుకున్నారు.ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు పెద్ద సంఖ్యలో కేటీఆర్ తో పాటు గౌతమ్ నగర్ చేరుకుని రాము యాదవ్,ఆయన సతీమణి సునీతలను పరామర్శించి, పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.ఈ సందర్భంగా కేటీఆర్ వెంట బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖరరెడ్డి తదితర ప్రముఖులు ఉన్నారు.

# అఖిల భారత క్షత్రియ మహాసభ

## రాష్ట్ర ఉపాధ్యక్షురాలికి ఘన సన్మానం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అఖిల భారత క్షత్రియ మహాసభ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నియమితులైన రాజపుత్ర సునీతబాయిని అచ్చంపేటలో ఘనంగా సత్కరించారు. స్థానిక రాజపుత్ర కాలనీ వాసులు, మహిళా సంఘాల సభ్యులు, నాయకులు ఆమెకు శాలువా కప్పి, మిఠాయిలు తినిపిస్తూ ఆమెకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సునీతబాయి మాట్లాడుతూ, "బీసీ జాబితాలో ఉన్న రాజపుత్ర వర్గానికి చెందిన ప్రజలు తెలంగాణలో అత్యంత వెనుకబడిన స్థితిలో ఉన్నారు. అన్ని రంగాలలోనూ వారికి అవగాహన కల్పించి, ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అచ్చంపేట మాజీ ఉపసర్పంచ్ రాణా ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ, "రాజపుత్ర వర్గానికి చెందిన వారు రాజకీయంగా పురోగమించాలంటే అధిక హోదాలు కల్పించాల్సిన అవసరం ఉంది. ఆయా రాజకీయ పార్టీలు వారి అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలి" అని కోరారు.ఈ కార్యక్రమంలో సంగీతాబాయి, దుర్గాబాయి, దీపికబాయి, స్వరూపాబాయి, సరోజాబాయి, జమునాబాయి, రాంబాయి, సబితాబాయి, లక్ష్మీబాయి, అరుణాబాయి, వందనాబాయి, పద్మబాయి, అశ్వితబాయి, రేణుకాబాయి, లిఖితాబాయి, అర్పనలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శనివారం 19 జూలై 2025

# ఆషాఢ మాసం ముగింపు
## సందర్భంగా గోరింటాకు సంబరాలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో ఆషాఢ మాసం చివరి శుక్రవారం సందర్భంగా గోరింటాకు సంబరాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు సందడి చేశారు. మహిళలు స్వయంగా మెహందీని తయారు చేసుకొని పరస్పరం అలంకరించుకున్నారు. సంప్రదాయ పద్ధతిలో మేళతాళాలతో, పాటలతో ఈ వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షురాలు దాసపత్రి శకుంతల మాట్లాడుతూ, “గోరింటాకులో ఆరోగ్యానికి ఉపయోగకరమైన గుణాలు ఉన్నాయి. ఇది సౌభాగ్యం, శుభతకు ప్రతీకగా పరిగణించబడుతుంది,” అని వివరించారు. ఈ కార్యక్రమంలో శకుంతల,గీత,హైమావతి,కల్యాణి, నిర్మల, ప్రశాంతి,రాజేశ్వరి,బాలకిష్టమ్మ, జంగమ్మ,కృష్ణవేణి,నారాయణమ్మ, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట మెప్మా పై వస్తున్న ఆరోపణలో వాస్తవం లేదు



మెప్మా టిఎంసి శ్వేత ప్రజా గొంతుక న్యూస్, (జులై 18)సూర్యాపేట మెప్మాపై కొందరు చేస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదని మెప్మా టిఎంసి శ్వేత అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీ మెప్మా నందు 2600 సంఘాలు ఉన్నాయని, ఆ సంఘాల ద్వారా చాలామంది రుణాలు తీసుకొని వ్యాపారాలు చేస్తున్నారని, ఆ రుణాలను తిరిగి సక్రమంగా చెల్లించే విధంగా తగిన చర్యలు చేపడుతున్నామని ఆమె తెలిపారు. కొన్ని సంఘాలలో రుణాలు వసూలు కానప్పుడు ఆర్పీలు వసూలు చేయడం జరుగుతుందని అయితే ఆర్పీలు వసూలు చేయకుండా కొందరు బయట వ్యక్తులు, మాజీ ఆర్పీ కోనె మంజుల తనకు 80 వేలు ఇచ్చినట్టు, లోన్ తీసుకున్నట్టు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ఆర్పీలు వసూలు చేస్తుంటే తిరిగి కట్టాల్సిన అవసరం లేదని కట్టకుండా నేను చూసుకుంటామని కొందరు మధ్యవర్తులుగా ముందుకు వచ్చి రుణాలు తీసుకున్న వారిని కట్టకుండా చేస్తున్నారని అటువంటి వారి వల్ల మెప్మాకు చెడ్డ పేరు వస్తుందని ఆమె తెలిపారు. గతంలో కూడా తాను ఆర్పీగా పని చేశానని పొదుపు సంఘం సభ్యురాలని అయితే తాను మెప్మా ద్వారా ఎటువంటి రుణం తీసుకోలేదని ఇచ్చినట్లుగా చెప్పడం కొన్ని సోషల్ మీడియాలో పత్రికలో వచ్చిందని తాను ఎవరి దగ్గర నుంచి డబ్బులు తీసుకోలేదని ఆమె తెలిపారు. మెప్మా రికవరీలో అడుగడుగున అడ్డుపడుతూ రుణాలు తీసుకున్నారు కట్టకుండా చేస్తున్న వారిపై తాము స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని చెప్పారు. రికవరిపై ఆర్ ఆర్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాము నిరంతరం కూడా కష్టపడుతూ సూర్యాపేట మెప్మాను రాష్ట్రంలో మరి అగ్రస్థానం నిలవడానికి కృషి చేస్తుంటే కొందరు కావాలని తమపై నిత్యం కూడా సోషల్ మీడియా ద్వారా పత్రికల ద్వారా దుష్ప్రచారం చేస్తూ మెప్మా యొక్క మంచి పేరును చెడగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తమ నుంచి ఎవరికి కూడా ప్రాణహాని లేదని తెలిపారు.కార్యక్రమంలో ఆర్పీల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి, కార్యదర్శి కోల మంగా, మంత్రాల పద్మ,గోనె విజయమ్మ, కప్పల పద్మ, పల్స విజయ, నూకల విజయ, గీతా దేవి, గోనె రజిత, కుందమల్ల లలిత, గండమల్ల వసంత, గోనెజ్యోతి, తదితరులు పాల్గొన్నారు

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



వర్షాకాలంలో అంటువ్యాధులు రాకుండా ప్రజలు ముందు జాగ్రత్త పాటించాలి. జిల్లా రజక సంఘం కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని,ఈ గ్రామ ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా రజక సంఘం కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా ముందు జాగ్రత్తగా గ్రామ ప్రజలు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అంటు వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు.మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని చెత్తా,చెదారాలు గ్రామపంచాయతీ నుండి ఇచ్చిన చెత్త డబ్బులలో వేసి గ్రామ పంచాయతీ కార్మికులకు అందించాలని తెలిపారు.పరిసరాలు శుభ్రంగా లేకపోతే జ్వరం,మలేరియా,డెంగు వంటి విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.ముఖ్యంగా ఇంటి దగ్గర ఉండే కుండలలో,పాత టైర్లలో నీరు నిల్వ ఉంచకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.




# చేతుల్లో పూసిన రంగులు
## మన సంస్కృతికి ప్రతిబింబాలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర స్థానిక శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ లో ఆషాఢం నెల చివరి శుక్రవారం సందర్భంగా మెహందీ పోటీ ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థినీలు సాంప్రదాయ దుస్తుల్లో హాజరై మెహందీ కళను తమ ప్రత్యేక శైలిలో ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బి అంజన బాబు పాల్గొని మాట్లాడుతూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో మన సంప్రదాయాలను నిలుపుకోవడంలో కీలకపాత్ర వహిస్తాయి అని పేర్కొన్నారు.కార్యక్రమంలో డైరెక్టర్ సి.హెచ్ చందు విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.



# సీఎం స్థాయి వ్యక్తిని టీఆర్ఎస్ నేతలు హౌలే,
## సన్నాసి అనడం ఏం భాష, ఏం సంస్కృతి..
## మన భాషను ప్రజలు నేర్చుకుంటారు....

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నల్లగొండ జిల్లా బ్యూరో:జులై: 18

అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించిన, పార్లమెంటు ఎన్నికల్లో గుండు సున్నా వచ్చిన టిఆర్ఎస్ నేతల తీరు మారలేదు.. పదేళ్లు అనుభవించిన అధికారం దూరమైందని బాధతో టిఆర్ఎస్ నేతలు మాట్లాడే భాషతో సమాజం తలదించుకుంటుంది..నీళ్లకోసమే అధికారాన్ని తెచ్చుకున్నాం, పదేళ్లు పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు మొద్దు నిద్రమూలంగా కృష్ణా గోదావరి జల్లాలో వాటాలు తేల్చుకోలేకపోయాం.. వారి కాలంలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతో ప్రస్తుతం నీళ్ల సమస్య ఏర్పడింది .....తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అవసరమైన బలం పార్లమెంట్లో లేకపోయినా సోనియాగాంధీ ఇతర పార్టీలను ఒప్పించి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారు....ఇప్పుడు గొప్పగా చెబుతున్న రివర్స్ పంపుడు స్టోరేజ్ టెక్నాలజీని 1978లో నాగార్జునసాగర్ లో కాంగ్రెస్ పాలకులు అందుబాటులోకి తీసుకువచ్చారు..... అంచనాలకు అందుకునే విధంగా రాష్ట్రంలోని అన్ని హైడల్ ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా నాగార్జునసాగర్ లో హైడెల్ విద్యుత్ ఉత్పత్తి పై సమీక్ష జరిపాము..... 17,162 మెగావాట్ల డిమాండ్ వచ్చిన రెప్పపాటు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసిన సిబ్బందికి అభినందనలు..... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాల మూలంగా కొత్తగా పరిశ్రమలు ఏర్పడి విద్యుత్ డిమాండ్ పెరిగింది.. ఫలితంగా జిడిపి పెరుగుదలకు దోహదపడింది.... కాలుష్య రహిత, తక్కువ ధరకు అందుబాటులోకి వచ్చే గ్రీన్ పవర్ ఉత్పత్తిపై దృష్టి పెట్టాం. 2029 - 30 నాటికి 20,000 మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నాం.....ప్రపంచంలో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునే రీతిలో విద్యుత్ సిబ్బందిని తర్ఫీదు చేసేందుకు ఆర్టిజెన్లు మొదలు సిఎండి వరకు శిక్షణ ఇస్తాం.....నాగార్జునసాగర్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు....

# దొంగను పట్టుకున్నా నెక్కొండ పోలీస్
# బంగారం వెండి స్వాధీనం కేసు నమోదు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి




పోలీసులను అభినందించిన ఏసిపి రవీందర్ రెడ్డి వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో జూన్ 26 మధ్యాహ్నం విద్యోదయ పాఠశాల దగ్గరలో బండారు కొమురయ్య ఇంట్లో బంగారం, వెండి ఆభరణాలు దొంగలు ఎత్తుకెళ్లారు ఆనాటి నుండి నెక్కొండ పోలీసులు, వరంగల్ క్రైమ్ పోలీసులు, సంయుక్తంగా కేసు దర్యాప్తు చేస్తూ నెక్కొండ రైల్వే స్టేషన్లో అనుమానస్పదంగా కనిపించడంతో పట్టుకొని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు ఏసిపి రవీందర్ రెడ్డి ఈ రోజు మీడియా ముందు దొంగతనం చేసి ఎత్తుకెళ్లిన బంగారం వెండి ఆభరణాలు మీడియా ముందు ప్రవేశపెట్టినారు నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, నేరేడు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ బీరు రమేష్ బాబు 32 సంవత్సరాలు పద్మశాలి కులానికి చెందిన ఇతను తల్లి చిన్న తనంలోనే చనిపోవడంతో తండ్రి సూరత్ వెళ్లిపోవడంతో చిన్నతనం నుండి జులాయిగా తిరుగుతూ చెడు అలవాట్లకు బానిసై దొంగతనాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు ఇతను పాత నేరస్తుడు గతంలో నల్లగొండ జిల్లా టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరు దొంగతనాలు చేశాడని, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం చేశాడని అతని వద్ద నుండి 20 తులాల బంగారు ఆభరణాలు ఒక కేజీ వెండి అభరణాలను అతని వద్ద స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎసిపి తెలిపారు నేరస్తుడిని రిమాండ్ కు తరలించి పాత కేసులపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎసిపి రవీందర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఏ సీ పీ మాట్లాడుతూ ఈ కేసు ఛేదించడంలో వరంగల్ క్రైమ్ ఏసిపి సదయ్య ,సీఐ బాలాజీ వరప్రసాద్, సిసిఎస్ వరంగల్ , ఎస్సై సిసిఎస్ ప్రమోద్ లతోపాటు క్రైమ్ కానిస్టేబుళ్లు మున్నా, వేణుగోపాల్, జంపయ్య, శ్రీనివాస్, నెక్కొండ ఎస్సై మహేందర్, హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ అక్బర్ పాషా, బి.రమేష్, సాంబయ్య, స్వామి ,లను ఏ సీ పీ రవీందర్ రెడ్డి అభినందించారు ప్రజలు పెళ్లిళ్లకు శుభకార్యాలకు పోయేటప్పుడు విలువైన వస్తువులను భద్రపరుచుకోవాలని లేదా బ్యాంకు లాకర్లో భద్రపరచుకోవాలని తెలిపారు గుర్తుతెలియని వ్యక్తులు గ్రామాలలో కనిపిస్తే అప్రమత్తంగా ఉండాలని వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారువరంగల్ సిపి ఆదేశాల మేరకు భూ తగాదాలు ,సివిల్ కేసుల్లో పోలీసులు జోక్యం చేసుకోకుండా, ప్రజల ఆస్తులను, ప్రాణాలను కాపాడడంలో ముందుండాలని తెలిపారు, ఈ కేసును ఇంత త్వరగా చేదించడంలో నర్సంపేట డివిజన్ లో ఇది రెండవ కేసు అని అతి తక్కువ సమయంలో దొంగలను గుర్తించి సొమ్ము రికవరీ చేశామని, ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్, ఎస్సై మహేందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 20న జరుగు గాంధారి మైసమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన
## మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా గాంధారి మైసమ్మ జాతర ఈనెల 20 వ తేదీన జరగనున్న నేపథ్యంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ శుక్రవారం సందర్శించారు జాతరకు వచ్చే భక్తులందరికి ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పార్కింగ్ కి సంబంధించి స్థలాన్ని పరిశీలించారు జాతరకు వచ్చే భక్తులు సహకరించాలని కోరారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా పోలీస్ వారి దృష్టికి తీసుకొని రావాలని చెప్పారు అనంతరం ఆలయ సిబ్బంది మరియు స్థానిక నాయకులు డీసీపీ భాస్కర్ గారికి సన్మానం చేసారు ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్, ఆలయ సిబ్బంది స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం




- స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య - కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు జూలై 18 ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్: ధర్మసాగర్ మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ముఖ్య అతిథిగా మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ ధర్మసాగర్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల బిక్ష కడియం శ్రీహరి కి ఎమ్మెల్యే పదవి మోసం చేసిన కడియం శ్రీహరి కి తగిన సమయంలో గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు కాంగ్రెస్ పార్టీ గత 18 నెలలుగా రాష్ట్ర ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు చేసింది శూన్యం బీ ఆర్ ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలను అమలు చేయడంలో కూడా విఫలం అయింది అక్కడ రేవంత్ రెడ్డి దోచుకుంటూ ఉంటే ఇక్కడ కడియం శ్రీహరి దోచుకుంటున్నాడు ఇక్కడ పక్కనే ఉన్న దేవనూరు లో సుమారు 20 ఏకరాల భూమి బినామీల పేరు మీద ఉంది నాకు ఒక్క గుంట భూమి లేదు అని అబద్ధం చెపుతున్నాడుస్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్లు అడిగే హక్కు కేవలం మన బీ ఆర్ ఎస్ పార్టీకే ఉంది కాంగ్రెస్ పార్టీ చేసింది శూన్యం మన ప్రభుత్వం పది సంవత్సరాలలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని ధర్మసాగర్ మండాలన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకున్నాం రేపు స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వెళ్ళినప్పుడు మనం చేసిన పనులు చెప్పుకుంటు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలిసేలా చేయాలిరాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి ఐక్యంగా పని చేసి ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగిరేలా కృషి చేయాలనీ అన్నారు ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు........



## కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన చౌదర్ పల్లి సతీష్

ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం జనగామ జిల్లా కార్యాలయంకు విచ్చేసిన సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదర్ పల్లి సతీష్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సతీష్ మెమోంటో తో బండి సంజయ్ ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో లింగాల గణపురం బిజెపి మండల అధ్యక్షుడు సంపత్ యాదవ్,లింగాల గణపురం ప్రధాన కార్యదర్శి గణేష్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు తాటిపాముల మల్లేష్ గౌడ్,బిజెపి సీనియర్ నాయకులు నర్సింగుల ఉపేందర్,లింగాల ఆదిత్య,గొరిగే సంపత్,మరి కుక్కల ప్రశాంత్,కెమిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలు అందజేత

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి చొరవుతో శుక్రవారం రోజున గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మహేష్, మాజీ ఎంపిటిసి బెజ్జంకి మోహన్, మాజీ ఉపసర్పంచ్ హరీష్ రావు, నాయకులు, గుజ్జుల మోహన్ రెడ్డి, చల్ల శేఖర్ రెడ్డి, బొలిశెట్టి నారాయణ, సూర విజయ్, కోల రాజు ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు సిద్ధినేనిగూడెం లో శంకుస్థాపన

**ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు**





తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆనాడు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉండి తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలు చూసి చలించి ఇల్లు లేని నిరుపేదల యొక్క కష్టాలు తీర్చాలని సదుద్దేశంతో ఆనాటి హామీలలో భాగంగా ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3500ఇళ్లను కేటాయించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా మధిర మండలం సిద్ధినేనిగూడెం సైదల్లిపురం గ్రామపంచాయతీలలో ఎంపికైన లబ్ధిదారుల ఇళ్లకు ముగ్గు పోసి శంకుస్థాపన కార్యక్రమాలను మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పిటిసి సూర%శీ% శెట్టి నాగభూషణం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఎంపీడీవో వెంకటేశ్వర్లు హౌసింగ్ ఏఈ అక్తర్ లు ముగ్గు పోసి పనులను ప్రారంభింపజేసినారుఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పాలనలో సొంతిల్లు నిర్మించుకుందామనుకున్నా పేదవాడి కలను కలగానే చేస్తూ కాలయాపన చేసి ఆనాటి ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాలను మోసం చేసిందని కానీ నేడు ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేదవారి సొంత ఇంటి కలను నిజం చేస్తూ గ్రామ గ్రామాన పండగ వాతావరణంలా ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమాలను మొదలు పెట్టడం జరిగిందని ఇందుకు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క కి ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య సైదిలిపురం మాజీ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు నెల్లూరు కమలాకర్ సూరంశెట్టి రాము నెల్లూరు విజయరాజు కటికల కృష్ణారెడ్డి రేగళ్ల పిచ్చిరెడ్డి రమేష్ కొంగల వెంకటరావు కొంగల వీరస్వామి తాటిపర్తి వెంకటేశ్వర్లు కూరపాటి కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ము లేపుతోందిగామహేశ్వరం నియోజకవర్గంలో భారీవర్షం

మహేశ్వరంమండలకేంద్రంలో పలుగ్రామాల్లో భారీవర్షం ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గములోని కందుకూరు మండలం బాలాపూర్ మండలం సరూర్ నగర్ మండలం మహేశ్వరం మండల కేంద్రాలలో భారీ వర్షం మున్సిపాలిటీ లలో జెల్ పల్లి, బాలాపూర్, బడంపేట్, సరూర్ నగర్, మహేశ్వరం మండల కేంద్రంలో.. పెద్దపులి నాగారం, దుబ్బచెర్ల, కోళ్ల పడకల్, నాగిరెడ్డిపల్లి, ఆకన్ పల్లి, గంగారం, పడమటి తండా, గ్రామాలలో. వర్షం ఎక్కువ పడడం పడటంతో.. కొన్నిచోట్ల విద్యుత్ అంతరాయం



ఏర్పడడం. మరియు పురాతనమైన ఇళ్లల్లోకి నీళ్లు రావడం ఇలాగే కొనసాగినట్లయితే పురాతనమైన ఇల్లు కూలిపోయే అవకాశాలు ఉన్నట్లు తెలియజేస్తున్నారు ఆయా ప్రాంతాలలో జనం అవస్థలు పడుతూ మరోవైపు పూర్తిగా మబ్బులు కమ్మేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. వర్షం దాటికి మరికొన్ని ఏరియాలలో ఫ్రీ కాస్ట్ వేసుకున్న వెంచర్లల్లో వాటర్ పూర్తిగా నిండిపోయి చెరువును తలపిస్తున్న దృశ్యాలు.. వర్షం పట్ల జాగ్రత్తగా ఉండాలని అధికారులు తెలియజేస్తున్నారు



## ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రగతిపై సమీక్ష - అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్.

మద్దూరు మండలం::ప్రజాగొంతుక ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై:18: సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, మద్దూరు గ్రామంలోని, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను శుక్రవారం రోజు, అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఇండ్లు నిర్మించుకుంటున్న వారికి ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు, మరియు సంబంధిత పలు సూచనలను వారికి తెలియజేశారు. తదననంతరం మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించడం జరిగింది. ఆ యొక్క ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి రిపేరు పనులను త్వరగా పూర్తి చేయాలని పి.ఆర్.ఏ.ఈ గౌస్ ఖాద్రి ని ఆదేశించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి టి.రాధిక, ఎంపీడీవో ఎస్.రామ్మోహన్, తహసిల్దార్ రహీం, ఎం.పీ.ఓ వెంకటేశ్వర్లు, పి.ఆర్.ఏ.ఈ గౌస్ ఖాద్రి, హౌసింగ్ ఏ.ఈ చిన్ను సహాని, తదితరులు పాల్గొన్నారు.



## ఆదరణ సేవ ఫౌండేషన్ లొ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ నందు మధిర వాస్తవ్యులు చారుగుండ్ల విజయ్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేకు కటింగ్ పండ్లు స్వీట్లు మహోన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు విజయ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 19 జూలై 2025





# ఐఐటీలో సీట్ సాధించిన విద్యార్థికి ఘన సన్మానం

మహమ్మదాబాద్ జులై 18 ప్రజా గుంతక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఐఐటీ ఖరగ్ పూర్ లో సీటు సాధించిన విద్యార్థి మహేష్ ను దేశాయిపల్లి గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రఘు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థి ఉత్తమ ప్రతిభతో ఐఐటి ఖరగ్ పూర్ లో సీటు సాధించడం అభినందనీయమని అన్నారు. శుక్రవారం విద్యార్థిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వెంకటయ్య, అంజలయ్య, కృష్ణ, చెన్నయ్య, బాలకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్

## చెల్లింపుల విషయంలో టీఆర్ఎస్, కాంగ్రెస్ దొందు దొందే



ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ నల్గొండ జిల్లా ప్రతినిధి జూలై: 18( ప్రజా గొంతుక న్యూస్) హాలియా : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) హాలియా డివిజన్ కమిటీ సమావేశం పట్టణ కేంద్రంలో నిర్వహించడం జరిగినది సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ హాజరై మాట్లాడుతూ..రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004 లో ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని నాటి ప్రభుత్వం తీసుకుని వచ్చింది. ప్రభుత్వమే సామాజికంగా, ఆర్థికంగా వెనుక బడిన వర్గాల విద్యార్థులకు డిగ్రీ మరియు ప్రొఫెషనల్ కోర్సులు, యూనివర్సిటీ విద్య చదువుతున్న విద్యార్థులకు ఈ ఫీజును చెల్లిస్తుంది. తెలంగాణ రాష్ట్రంగా విభజన చెందినా తర్వాత ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని మార్చాలని చూసింది. విద్యార్థుల ఉద్యమించటంతో వెనక్కు తీసుకుంది. 2014 నుండి 2018 వరకు ఫీజులు చెల్లించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం 2019- 20 విద్యాసంవత్సరం కొంత బకాయిలను ఉంచింది. అప్పటి నుండి రాష్ట్రంలో 2024 వరకు సుమారు 5358 కోట్ల స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు ఇతర స్కీం లకు వాడుకుంది. విద్యార్థులకు ఒక్క పైసా చెల్లించకుండా వారి చదువుల నుండి మధ్యలోనే డ్రాప్ అయ్యే చర్యలకు పూనుకుంది. బిఆర్ఎస్ పాలనలో ఫీజు బకాయిలు ఇవ్వలేదని, ఈ పథకాన్ని తీసుకుని వచ్చింది మా కాంగ్రెస్ అని మేం అధికారంలోకి వస్తే ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామని, మరింత అభివృద్ధి చేసి అందరికి బకాయిలు లేకుండా ఇస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టో లో హామీని ఇచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఫీజుల బకాయిలు చెల్లించలేదు. పైగా ఆర్థిక పరిస్థితి బాగా లేదని బుకాయిస్తుంది. ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ పథకానికి సవరణలు చేసి ముందు విద్యార్థుల డబ్బులు పెట్టి చదువుకోవాలని తర్వాత మేము ఫీజు రీయింబర్స్ చేస్తామని వాదిస్తోంది. ఈ పథకం కింద రాష్ట్రంలో 13 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులు చదువుతున్నారు. వారికి గత ప్రభుత్వాల బకాయి, కాంగ్రెస్ ఇవ్వాల్సిన నిధులు కలిపి 8,158 కోట్లు నిధులు ఇవ్వాలి. ప్రైవేట్ కళాశాలలు, విద్యాసంస్థలు విద్యార్థులకు ఫీజులు ప్రభుత్వం ఇవ్వడం లేదని పేరుతో విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారు. తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారు. విద్యార్థుల ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలు నిర్వహిస్తామని చెప్పి యూనివర్సిటీలో పరీక్షలు బంద్ చేసి మరీ నిరసనలు చేశారు. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లు మూత పడ్డాయి. ఉస్మానియా, కాకతీయ లాంటి రాష్ట్ర యూనివర్సిటీలు, చివరకు సెంట్రల్ యూనివర్సిటీలో చదివే విద్యార్థులు కూడా తమ చదువులను మధ్యలో డ్రాప్ చేస్తున్నారు. ముందు విద్యార్థులు కట్టాలని తర్వాత విద్యార్థి అకౌంట్ లో నిధులు వేస్తామని పేరుతో నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం తప్పుకుంటుంది. విద్యార్థులు తమ ఫీజులు విడుదల చేయాలని నిరసనలు చేస్తున్నారు. రోడ్ల పైకి వస్తున్నారు. హక్కులు అడుగుతున్న విద్యార్థుల పై పోలీసులు అరెస్టు చేసి కేసులు పెడుతున్నారు. వేలాది మంది విద్యార్థులు రోడ్లపైకి వచ్చి తమ ఫీజులను ఇవ్వాలనీ పోరాడుతున్నారు, తక్షణమే ప్రభుత్వ విద్యారంగ సమస్యలు, పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు విద్య రంగ సమస్యలు పరిష్కరించాలని జూలై 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ కు పిలుపునివ్వడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోరే రమేష్ డివిజన్ అధ్యక్షుడు నల్లబెల్లి జగదీష్,సాయి వర్షిత్ శివ నరేష్ ఇమ్మనియాలు నరేష్ బ్రమ్మి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వహాస్పిటల్ లో సాధారణప్రసవాలు పెరగాలి






సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేసి త్వరలో లబ్ధిదారులకి అందజేయాలి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ ఏరియా హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్య హాస్పిటల్ లో సాధరణ డెలివరీల సంఖ్య పెంచాలని, హాస్పిటల్ కి వచ్చే రోగులకు కావలసిన సౌకర్యాలు కల్పించాలని, శానిటేషన్ సక్రమంగా ఉండాలని, వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, రోగులకు కావలసిన మందులు సిద్ధం చేసుకోవాలని, నార్మల్ డెలివరీల సంఖ్యను పెంచాలని, డైట్ సరిగా అందించాలని కలెక్టర్ అన్నారు. హుజుర్నగర్ ఎన్ ఎస్ పి క్యాంపు నుండి వచ్చిన 45 సంవత్సరాల ఆతుకూరి సతీష్ ను లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నందు వలన కలెక్టర్ అతనిని పరామర్శించి,డాక్టర్స్ ఎలా చూస్తున్నారని,ఆహారం సరిగ్గా ఇస్తున్నారా లేదా,మంచిగా ఉంటుందా అని అడిగి తెలుసుకున్నారు. ఆర్ఎంఓ సిబ్బంది కొరత ఉన్నదని కలెక్టర్ కి సూచించగా,సిబ్బంది కొరత మా దృష్టిలో ఉన్నదని దాని గురించి కమీషనర్ తో మాట్లాడతానని చెప్పారు. మోడల్ హౌజింగ్ కాలనీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి.హుజూర్ నగర్ రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న హౌజింగ్ కాలనీని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ కాలనీ లో పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేసి త్వరలో లబ్ధిదారులకి అందజేయాలని సూచించారు.రోడ్లు,ఎలక్ట్రిసిటి, నీటి వసతి త్వరగా ఏర్పాటు చేయాలని అలాగే వర్షాకాలం కాబట్టి రోడ్లకి ఇరువైపులా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి,ఆర్ ఏం ఓ డాక్టర్ రవికుమార్,గైనకాలజిస్ట్ డా.సింధు, జనరల్ సర్జన్లు వెంకటాద్రి,సునీల్ కుమార్, డ్యూటీ డాక్టర్ సంతోష్,హౌ జింగ్ డి ఈ సిధ్ధార్థ, డిప్యూటీ ఈఈ జంగయ్య, ఏ ఈ సాయిరాం, వర్క్ ఇన్స్ పెక్టర్ అబ్దుల్లా,తదితరులు పాల్గొన్నారు.

# గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు ఎన్నిక



గండీడ్ జులై 18 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని జంగం రెడ్డిపల్లి, గండీడ్,కొమిరెడ్డిపల్లి గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. జంగం రెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కోస్గి మొగులయ్య,గండీడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వేపూరి చిన్న హన్మయ్య,బాబ్రీ,కొమిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రాజు లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ చేపట్టే కార్యక్రమాలను నిర్వర్తిస్తూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో. గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు నరసింహారావు, పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, వెంకన్న గౌడ్, వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హరిందర్ రావు,భగవంతు రెడ్డి, గుముడాల చెన్నప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పథకం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందే:

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి



110 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు, ఇండ్ల మంజూరు ప్రత్యక్ష ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నుండి రాష్ట్ర ప్రజల అభిప్రాయాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అమలు చేసిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని వర్తక సంఘంలో 110 మందికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మున్సిపల్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన గడిచిన 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఇళ్లను ఇవ్వలేదని పేర్కొన్నారు. 18 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం వంటి మహెూన్నత కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మహిళ అధ్యక్షురాలు తాటిపాముల మమత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధ,యూత్ పట్టణ అధ్యక్షులు బత్తిని నాగరాజు,హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,షాకీర్,మున్ను,కడకుంట్ల నరేష్,రాకేష్ నాయక్,రాజీవ్, అశోక్,రాంకీ,రాజారెడ్డి,మసుద్, కట్ల నర్సయ్య, వాసం దిలీప్, మచ్చ శేఖర్, సంతోష్ , జనార్ధన్, సందేలరాజేష్, గణేష్, సాయి,శివ,రాజేష్,రాజారెడ్డి,నవీన్,షాబీర్,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు ఇన్చార్జీలు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షునికి సన్మానం

ప్రత్యక్ష ప్రజాగొంతుక న్యూస్ రాయికల్ జూలై 18 రాయికల్ మండల కేంద్రంలో జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షులు గా శ్రీ మూగల మారుతి ఎన్నికైందున వారికి భారతీయ జనతా పార్టీ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే రాయికల్ మండల స్వర్ణకార సంఘం అధ్యక్షులు శ్రీ మూగల సంజీవ్ కి మండల శాఖ తరుపున పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆకుల మహేష్ ,ఉపాధ్యక్షులు వట్టిమల్ల శ్రీనివాస్, సంకోజి మహేష్ , ఉడుత రవీందర్ , జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ముత్యం రెడ్డి , తిప్పిరెడ్డి రాజశేఖర్, భూమేష్, తిరుపతి నాయక్ మరియు మండల స్వర్ణ కారులు పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ఎంఈఓ ప్రభుదయాల్ – విద్యార్థులతో మమేకం

ప్రజా గొంతుక న్యూస్ జూలై 18/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ( కొత్తగూడెం )మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) డాక్టర్ ప్రభుదయాల్ విద్యావ్యవస్థ పట్ల తన అంకితభావాన్ని మరోసారి చాటుకున్నారు. ప్రతిరోజూ ఏదో ఒక ప్రభుత్వ పాఠశాలను సందర్శిస్తూ, విద్యాభివృద్ధికి మార్గదర్శనం చేస్తున్న ఆయన, నేడు 2ఇంక్లైన్, నేతాజీ పాఠశాలలను సందర్శించారు.ఎంఈఓ ప్రభుదయాల్ తన పర్యటనలో భాగంగా పాఠశాలల్లో విద్యార్థుల రోజువారీ హాజరును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం, లైబ్రరీ నిర్వహణను పరిశీలించి, విద్యార్థులకు పుస్తక పఠనం ఎంత ముఖ్యమో తెలియజేశారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను కూడా నిశితంగా పరిశీలించి, ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి సహా భోజనం చేసి, వారి దైనందిన జీవితంలో భాగమయ్యారు.పాఠశాల అభివృద్ధిని మరింత వేగవంతం చేసే లక్ష్యంతో, ఎంఈఓ ప్రభుదయాల్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మరియు సభ్యులతో విస్తృత చర్చలు జరిపారు. ఈ చర్చల్లో పాఠశాల భవిష్యత్ ప్రణాళికలు, మౌలిక వసతుల కల్పన, విద్యా నాణ్యత పెంపుదల వంటి అంశాలపై లోతైన మంతనాలు జరిపి, కీలక తీర్మానాలు చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభుదయాల్ మాట్లాడుతూ, పాఠశాల ఇప్పటికే ఎంతో మార్పు చెందిందని ప్రశంసించారు. అయితే, ఇంకా మెరుగైన ఫలితాలు సాధించడానికి, విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని కోరారు. ఆయన నిరంతర పర్యవేక్షణ, మార్గదర్శనం కొత్తగూడెం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## భారీ వర్షానికి.. చిన్నగోల్కొండ బ్రిడ్జి వద్దనీట మునిగిన బస్సు



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలానికి పలు గ్రామాలకు శంషాబాద్ చిన్న గోల్కొండ బ్రిడ్జి నుండి సంగిగూడ గ్రామం మీదుగా.. పులిమత్త, అమీర్పేట్, నాగిరెడ్డిపల్లి, మాణిక్యమ్మ కూడా, ఇలా పలు గ్రామాలకు శంషాబాద్ బస్సులో ఇదే బ్రిడ్జి కిందకి వెళ్లి రావడం జరుగుతుంది భారీ వర్షం కారణం వల్ల బస్సు నీట మునగడంతో... వాహనదారులు... ఇబ్బందులకు గురవుతూ... పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ 15 నుండి దారి మళ్లించడం జరిగింది అధికారులు వెంటనే స్పందించి ఈ వాటర్ కి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు వేడుకుంటున్నారు



## కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### పాఠశాలల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం కాల్వ శ్రీరాంపూర్ మండలంలో నిర్మాణంలో ఉన్న పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం అంకంపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు, అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మడిపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్, నిర్మాణంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల, ఉషన్నపల్లి గ్రామంలోని నిర్మాణంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మెట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కిష్టంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లను కలెక్టర్ పరిశీలించారు. మడిపల్లి, ఉషన్నపల్లి గ్రామాలలో నిర్మాణంలో ఉన్న పాఠశాలల పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మడిపల్లి పాఠశాలలో ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులు కూడా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మొట్లపల్లిలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కను నాటారు.కాల్వ శ్రీరాంపూర్ మండల పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలని, ముఖ్యంగా పాఠశాల ప్రాంగణం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ మండల పంచాయతీ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో పూర్ణ చందర్ రావు, మండల పంచాయతీ అధికారి ఆరిఫ్, పంచాయతీరాజ్ ఏఈ శ్రవణ్, మండల విద్యాశాఖ అధికారి మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు





ప్రజా గొంతుక న్యూస్, (జులై 18)సూర్యాపేట:బిఆర్ఎస్ పార్టీ నాయకులు 33 వ వార్డు ఇంచార్జ్ మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నాడు శ్రీరామ్ నగర్ కలెక్టరేట్ రోడ్డు వద్ద కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వార్డ్ లోని శ్రీరామ్ నగర్ రోడ్ నెంబర్ వన్ నుంచి రోడ్ నెంబర్ 6 వరకు రోడ్డు మార్గాలను తెలియజేసే పేర్లతో ఇనుప స్తంభాలని నిర్మాణం చేసి ఆయా రోడ్ల వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మీలా వంశీ మాట్లాడుతూ మాజీ మంత్రి తెలంగాణ సూర్యాపేట జిల్లా అభివృద్ధి ప్రదాత గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని జగదీశ్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. తాము శ్రీరామ్ నగర్ లో రోడ్ల నిర్మాణం కోరినప్పుడు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి వెంటనే నిధులు మంజూరు చేయించారని వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. తన సొంత ఖర్చులు 20,000 ఖర్చుపెట్టి శ్రీరామ్ నగర్ రోడ్ నెంబర్ 1 నుంచి రోడ్ నెంబర్ 6 వరకు ఐరన్ రాడ్లతోని నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ నేమ్ బోర్డుల ద్వారా ప్రజలకు చిరునామా తెలియడం సులభంగా ఉంటుందని ఆయన అన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆశీస్సులతో తాను వార్డులో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల మీద నిరంతరం అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి ప్రజలకు తన వంతు సేవ చేస్తున్నాని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు తలకోట లక్ష్మయ్య, వెంపటి శబరినాద్, మంచాల శ్రీనివాస్ గుప్తా, శ్రీరంగం రాము, యామ సంతోష్, ఇంకా వార్డుకు చెందిన నాయకులు మహంకాళి శివ,, వెంపటి శ్రీను, రాజేష్,, గూడూరు రవి,, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి పథకం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందే...!

### 110 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

### పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు, ఇండ్ల మంజూరు

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి





ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నుండి రాష్ట్ర ప్రజల అభిప్రాయాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అమలు చేసిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని వర్తక సంఘంలో 110 మందికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మున్సిపల్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన గడిచిన 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఇళ్లను ఇవ్వలేదని పేర్కొన్నారు. 18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం వంటి మహోన్నత కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మహిళ అధ్యక్షురాలు తాటిపాముల మమత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధ,యూత్ పట్టణ అధ్యక్షులు బత్తిని నాగరాజు,హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,షాకీర్,మున్ను,కడకుంట్ల నరేష్,రాకేష్ నాయక్,రాజీవ్, అశోక్,రాంకీ,రాజారెడ్డి,మసుద్, కట్ల నర్సయ్య, వాసం దిలీప్, మచ్చ శేఖర్, సంతోష్ , జనార్ధన్, సందేలరాజేష్, గణేష్, సాయి,శివ,రాజేష్,రాజారెడ్డి,నవీన్,షాబీర్,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు ఇన్చార్జీలు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఊర కుక్కల దాడిలో బాలుడు మృతి.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 18 : మెదక్ జిల్లా. శివంపేట మండల పరిధిలోని రూప్ల తండాలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. రూప్ల తండావాసులు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన లావణ్య ఓబ్యా దంపతుల కుమారుడు నితున్ 4 సంవత్సరాలు ఇంటి సమీపంలో ఉన్న కిరాణం కొట్టులో కురుకురే కొనుక్కోవడానికి వెళుతుండగా ఊర కుక్కలు బాలుడు పై దాడి చెయ్యగా ఇది గమనించిన తండవాసులు కుక్కలను తరిమికొట్టే ప్రయత్నం చేసిన తలకు మెడ భాగంలో త్రివగాయాలయ్యాయి. వెంటనే నర్సాపూర్ ప్రభుత్వం హాస్పిటల్ కు తరలించారు. శరీరమంతా ఇన్ఫెక్షన్ సోకి దద్దుర్లు వచ్చాయి. డాక్టర్లు చికిత్స చేసిన లాభం లేకుండా పోయింది. మృతి చెందిన బాలుడు ని మార్చరికి తరలించారు. మృతి చెందిన బాలుడు నితున్ జన్మదిన వేడుకలు నిన్న గురువారం జరిగాయి. ఈ శుక్రవారం సాయంత్రం మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, తాండవాసులు శోకసముద్రంలో మునిగిపోయారు.

## ఆధార్ అపడేషన్ కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు..




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఆగస్టు 5 నుంచి 8 వరకు కలెక్టరేట్ లో ఆధార్ అపడేషన్ కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఆధార్ కార్డు పొందేందుకు మీసేవ ద్వారా అడ్రస్ తో జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్ , తల్లి లేదా తండ్రి అప్ డేట్ చేసిన ఆధార్ కార్డు ఉండాలని అన్నారు. ఆధార్ కార్డులో అడ్రస్ మార్పు కోసం ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా నివాస సర్టిఫికెట్, బ్యాంకు పుస్తకం/ పోస్టల్ బుక్ తో సహా అటెస్టడ్ దరఖాస్తు ఫారం ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులు పేరు స్పెల్లింగ్ పొరపాట్ల సవరణకు ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా ప్యాన్ కార్డు లేదా ఎస్.ఎస్.సి మార్కుల మెమో లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా మైనర్ ఐతే బర్త్ సర్టిఫికెట్ ఉండాలని, పెళ్లి తర్వాత పేరు మార్పు కోసం సబ్ రిజిస్టర్ జారీ చేసిన మ్యారేజ్ సర్టిఫికెట్ , పెళ్లి ఫోటో, ఇతర గుర్తింపు కార్డులు ఉండాలని, పూర్తిగా పేరు మార్పు కోసం గెజిటెడ్ చేసి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆధార్ కార్డు లో డేట్ అఫ్ బర్త్ కరెక్షన్ కోసం బర్త్ సర్టిఫికెట్ , 21 సంవత్సరాల పైబడిన వారికి ఫోటో తో కూడిన మార్కుల మెమో లేదా ఇండియన్ పాస్పోర్ట్ ఉండాలని అన్నారు. ఆధార్ కార్డు బయోమెట్రిక్ అప్డేట్ కోసం బయట 100 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, ప్రస్తుతం ఈ క్యాంపులో అవసరం లేదని అన్నారు. ఆధార్ అప్డేషన్ అవసరం ఉన్నవాళ్లు ఈ 15 రోజుల వ్యవధిలో కావలసిన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు.కలెక్టరేట్లో ఏర్పాటుచేసే ఆధార్ అప్డేట్ క్యాంపు ను అవసరమైన ప్రజలు, ఉద్యోగులు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 19 జూలై 2025

# ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే మా లక్ష్యం..

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి మండలంలోని కాపులపల్లి, కనగర్తి గ్రామాల్లో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసి స్థానిక నాయకులతో కలిసి ముగ్గులు పోసి భూమి పూజ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ..

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి వారి కళ్ళల్లో ఆనందం చూసేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. సంవత్సరం నర కాలంలోనే ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేస్తున్నామని ప్రతి గ్రామంలో లక్షలాది రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నామని అందులో భాగంగా నేడు కాపులపల్లి, కనగర్తి గ్రామాలలో ఇందిరమ్మ గృహాల మంజూరు మరియు అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణాలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందిస్తున్నామని గత పది సంవత్సరాలు రేషన్ కార్డ్ డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన పాపాన గత ప్రభుత్వం పోలేదని ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 31 కోట్ల రూపాయల బోనస్ ను అందించిన ఘనత మనదేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పటి నుండి చివరి ఆయకట్ట వరకు రైతులకు నీరందిస్తున్నామని 29 రాష్ట్రాలలో సన్న బియ్యం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా నీరు పేదలందరికీ సన్న బియ్యం అందించి మూడు పూటలా భోజనం చేసేలా తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. 80% పై చిలుకు మందికి కరెంట్ బిల్లు ఉచితంగా వస్తుందని అన్నారు గత పాలకులు దళిత కాలనీలను చీకటిమయం చేసి వారు, కారు చీకట్లో మగ్గేలా పాలనను కొనసాగించారని ముక్కు పిండి కరెంట్ బిల్లులు బస్సులు చేసిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ ఇచ్చిన ఘనత తమదేనని పేర్కొన్నారు. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని ఫ్రీ బస్సు ను మహిళలకు అందిస్తున్నామని రైతు భరోసాను ఇచ్చామన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్ పాలనలో సన్న వడ్లు పండించాలని చెప్పి రైతులను నట్టేట ముంచారని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేసిన ఘనత తమదేనని నియోజకవర్గంలో గతంలో ఇసుకను అమ్ముకున్న పాలకులు ఉన్నారని ప్రస్తుతం తాము అతి చౌకగా ఇసుకను అందిస్తున్నామని అన్నారు. సంవత్సర నర కాలం పూర్తయిందని ఇంకా మూడున్నర సంవత్సరాల కాలం మిగిలి ఉందని ఇచ్చిన హామీలను అన్నింటిని దశలవారీగా అమలు పరుస్తున్నామని హామీ ఇచ్చారు. అనంతరం రేషన్ కార్డుల ఇందిరమ్మ గృహాల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీడీఓ, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ కు జై కొట్టాల్సిందే...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు మాట్లాడుతూ పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్కరికి ఇండ్లు ఇవ్వలేదు అని,ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిందికాంగ్రెస్ప్రభుత్వంఅని,బిఆర్ఎస్ పార్టీకి ఇందిరమ్మ ఇండ్లకు ఎలాంటి సంబంధం లేదు కానీ బిఆర్ఎస్ నాయకులు సంబరాలు చేసుకుంటున్నారు అదేవిధంగా బిఆర్ఎస్ నాయకులు వచ్చే 3 1/2 సంవత్సరాలు సంబరాలు చేస్తు కాంగ్రెస్ ప్రజా. ప్రభుత్వానికి జై కొట్టక తప్పదు. బిఆర్ఎస్ కు నాయకుల మాయ మాటలు నమ్మొద్దనిఅని పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మాత్రమే అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి కృషితో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఇచ్చిన హామీల మేరకు ఉచిత గ్యాస్, ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్న బియ్యం, రేషన్ కార్డు లాంటి పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు..



# టీఎస్ జేయూ మహిళా విభాగం

## రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా పోచంపల్లి రజిత



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం టీఎస్ జేయూ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన జర్నలిస్ట్ పోచంపల్లి రజిత శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో జనగామ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ ప్రతిపాదన మేరకు రాష్ట్ర అధ్యక్షుడు నారగొని పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆమె ఎన్నికను ప్రకటించారు. రజితతో పాటు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వరంగల్ కు చెందిన జర్నలిస్ట్ తాటికొండ రజనిని ఎన్నుకున్నారు. అలాగే టీఎస్ జెయు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మాట్ల సంపత్, కార్యవర్గ సభ్యులుగా గంద్రాతి విజయాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రజిత శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం అప్పగించి బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని, సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు పావుశెట్టి శ్రీనివాస్, నాగపురి నాగరాజ్, అన్ని జిల్లాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు, జర్నలిస్ట్ నేతలు పాల్గొన్నారు.

# పది ఏండ్లలో మీరు ఇచ్చిన ఇండ్లు ఎక్కడ బిఆర్ఎస్ నాయకుల్లారా..

## ప్రజల్లారా బిఆర్ఎస్ నాయకుల కపట మాటలు నమ్మవద్దు

### కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల ఉపాధ్యక్షుడు మట్టి బాలరాజ్..



ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మీరు ఇచ్చిన ఇండ్లు ఎక్కడ ఉన్నాయో చూపెట్టండి టిఆర్ఎస్ నాయకుల్లారా మీ కపటం మాటలను ప్రజలు నమ్మరు అనిఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వంఅని,బిఆర్ఎస్ పార్టీకి ఇందిరమ్మ ఇండ్లకు ఎలాంటి సంబంధం లేదు అని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల ఉపాధ్యక్షుడు మట్టి బాలరాజ్ అన్నారు.పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి కృషితో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లను ఏం. యల్. ఏ ఇచ్చిండని చెప్పుకోవడం విడ్డూరమని గడిచిన పది సంవత్సరాలలో ఒక్కడబల్ బెడ్ రూమ్ ఇప్పించలేదని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇండ్లను మేమే ఇచ్చినామని చెప్పుకుంటూ కేసిఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం విడ్డూరం అన్నారు. నిజంగా బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేయాల్సి వస్తే పేదోడి సొంతింటి కల నెరవేరుస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని హితవు పలికారు.

# ఇందిరా మహిళా శక్తి చెక్స్ పంపిణీ కార్యక్రమం



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జులై: 18నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రామ్ లక్ష్మి నరసింహ గార్డెన్ యందు ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది ముఖ్యఅతిథిగా పిడి డిఆర్డి ,మరియు ఏ పి డి , డిపిఎం ఏపీఎంస్ సీసీలు వివోఏలు అన్ని మండల సమైక్యాల ఆరు మండల సమైక్యల ఈ సాగర్ నియోజకవర్గం లో ఉన్నటువంటి ఆరు మండలం సమాఖ్యల అధ్యక్షులు గ్రామ సంఘాల అధ్యక్షులు మండల సమాఖ్యలో అధ్యక్షులు వివోఏలు సంఘ బంధ సభ్యులు అటెండ్ కావడం జరిగింది. ఈరోజు మన నియోజకవర్గంలో జరిగినటువంటి అభివృద్ధిని తెలియపరచుట గాను ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది చెక్స్ డిస్ట్రిబ్యూషన్ పావలా వడ్డీలు బ్యాంకు లింకేజీ శ్రీనిధి డిస్ట్రిబ్యూషన్ చెక్స్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది కావున ఇట్టి విషయము తమరికి తెలియపరచడం జరుగుతుంది





# మళ్లీ మరోసారి గెలుపుతో బిఆర్ఎస్ జండా ఎగరేద్దాం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం గ్రామ, మండల స్థాయిలో మళ్లీ మరోసారి గెలుపుతో బిఆర్ఎస్ జండా ఎగరేద్దాం అని మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి పిలుపునిచ్చారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామంలో క్లస్టర్ ఇన్చార్జిగా గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కార్యకర్తల ఆత్మీయ పలకరింపులో పాల్గొన్నటువంటి గద్దల నర్సింగరావు ,పెద్దిరాజు రెడ్డి , ఉల్లెంగల నర్సింగ్, జనగామ జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి , జనగామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మరియు బాల్ద శ్రీధర్, మరియు ఉల్లెంగల శ్రీనివాస్ నారాయణపురం ,నక్కవోనిగూడెం మాజీ ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు మల్లారెడ్డి 50 పాల ఉత్పత్తిదారుల చైర్మన్ సత్తయ్య ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి, గద్దల నరసింహారావు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగినది .సమావేశంలో పార్టీ నాయకులకు దిశా నిర్దేశాలను తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ గెలుపులో అందరూ కలిసికట్టుగా పార్టీ నిర్ణయించిన వ్యక్తిని ఏకగ్రీవంగా గెలిపించుకునే విధంగా అందరూ కలిసికట్టుగా ఉండాలని తెలియజేస్తూ మాట్లాడడం జరిగినది.

# ఇందిరమ్మ ఇండ్లకు బిఆర్ఎస్ పార్టీకి ఏం సంబంధం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పదేళ్లలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వని బిఆర్ఎస్ నాయకుల్లారా ఏం చేశారని పల్లా రాజేశ్వర్ రెడ్డి కి కేసిఆర్ కు పాలాభిషేకం చేశారు అని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు. పది సంవత్సరాల్లో పేద వర్గాన్ని పట్టించుకోని ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో మా నాయకులు జనగామ ప్రాంత అభివృద్ధి ప్రదాత డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డి చొరవతో జనగామ నియోజకవర్గంలో ప్రతి పేదవాడి సొంతింటి కల సహకారం చేసే విధంగా ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి పేదవాడి కల నెరవేర్చింది. దానికి బిఆర్ఎస్ నాయకులు కేసీఆర్ కు పాలాభిషేకం చేయడం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు. మండల ప్రజలందరూ అన్ని గమనిస్తున్నారు అని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేస్తారు అన్నారు.

# పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించడమే మా లక్ష్యం..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంసుల్తానాబాద్ పట్టణంలో బాలికల మహాత్మ జ్యోతిబాపూలే బాలికల డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా ప్రభుత్వ కళాశాలను ప్రోత్సహిస్తున్నామని 2023 సంవత్సరంలో ప్రారంభించిన ఈ కళాశాలలో మొదటి సంవత్సరమే 92 శాతం ఉత్తీర్ణత సాధించిందని రానున్న రోజుల్లో 100% ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయినీలు కృషి చేయాలని అన్నారు. గతంలో కళాశాల పాఠశాలలో ఉండడంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రిన్సిపాల్ తమ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి అన్ని వసతులతో ఉన్న ఈ భవనాన్ని ఎంచుకొని ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిర్విరామం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి ఇప్పుడు ఉన్న విద్యార్థుల సంఖ్య కంటే ఎక్కువగా 300 మంది విద్యార్థినిలు ఉండేలా కృషి చేయాలని తద్వారా జిల్లా మంత్రి శ్రీధర్ బాబు గారితో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ సహాయంతో రానున్న రోజుల్లో అధునాతన సౌకర్యాలు ఉండే విధంగా 5 ఎకరాల స్థలాన్ని పరిశీలించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో అధునాతన సౌకర్యాలు ఉన్న నూతన బిల్డింగ్ నిర్మించేందుకు కృషి చేస్తానని అన్నారు.